అనే గ్రంథాన్ని వెలువరించారు. విప్లవ కవిత్వం (1986-91)-
ఎప్పటికప్పుడు సమాజాన్ని ఉన్నదున్నట్లు పరిశీలించి,
దాని నుండి కొత్త దృక్పథాన్ని ఏర్పరచుకోవాలన్నది
ఈ కవిత్వ సారాంశం. దళిత, ముస్లిం తదితర అస్తిత్వ
వాదాలు రూపొందడానికి ఈ కవిత్వం దోహదపడింది.

ఈ దశాబ్ది చివర గ్రామీణ సమస్యల్ని చిత్రీకరిస్తూ
బోయ జంగయ్య రాసిన 'జాతర' ప్రసిద్ధి చెందింది. విశ్వవిద్యా
లయాల్లో పాఠ్యపుస్తకంగా పెట్టడం అందుకు నిదర్శనం.
ఇంతకు ముందే ఆయన ఎచ్చరిక (1983) అనే కథాసంపుటం
వేశారు. 70, 80 దశాబ్దాల్లో తెలుగు సాహిత్యంలో ప్రేమ
ఇతివృత్తంతో నవలలు విరివిగా వచ్చాయి. కోలాహలం
లక్ష్మణరాజు కన్నీళ్లలో పన్నీటిజల్లు, పరిహారం, ప్రేమభిక్ష,
ప్రేమ వేసిన పెళ్ళి, మొదలగు 25 నవలలు రాశారు.

అస్తిత్వ ఉద్యమాలకు 90వ దశాబ్దం ఉచ్ఛదశ.
అంతేకాక ఈ దశాబ్దిలో నూతన ఆర్థిక విధానం ప్రారంభమయి
సమాజంలో అనేక మార్పుల్ని తీసుకొచ్చింది. అయినా అభ్యుదయ
భావాలతో, విప్లవభావాలతో కవిత్వం వస్తూనే ఉన్నది. ఎన్. వేణుగోపాల్
మట్టిపొత్తిళ్లు (1991) వెలువడింది. ఎన్‌కౌంటర్ చేయబడిన
నక్సలిస్టు సలాం రసూల్ పేరు మీద డా. సుధాకర్ దీర్ఘకవిత రాశారు.
గోపి వంతెన (1993), బాణాల, కాంచనపల్లి, ఏనుగు నరసింహారెడ్డి
'ధమకి' (1995) విప్లవకవిత్వంతో పాటు విప్లవకవిత్వ తాత్త్వికత
మీద ప్రశ్నలతో సుంకిరెడ్డి నారాయణరెడ్డి 'తోవ ఎక్కడ' 1994
దళిత దృక్పథంతో జూలూరి 'పాదముద్ర', 'పొలికట్టె' వచ్చాయి.
1992 నీలగిరి సాహితి దళిత బహుజన, స్త్రీవాద, ముస్లింవాద,
ప్రపంచీకరణ వ్యతిరేక వాదాలకు పాదుకొల్పింది. ఈ వాదాల
అనేక మంది యువకవులు ఆవిర్భవించారు. సుంకిరెడ్డి నారాయణరెడ్డి
గారి సంపాదకత్వంలో 'బహువచనం' 1996 లో వచ్చింది. తెలంగాణ
దళిత బహుజన వాద తొలి సంకలనమిది. ఈ సంకలనం ద్వారా
పగడాల నాగేందర్, స్కైబాబా, అంబటి వెంకన్న, ఎం. వెంకట్,

ఎ. దుర్గా ప్రసాద్, కె. వెంకట్, చిత్రం ప్రసాద్, వేముల ఎల్లయ్య ప్రసిద్ధిగాంచారు. అగ్రవర్ణ ఆధిపత్యాన్ని ధిక్కరిస్తూ రాసిన సంకలనంలోని చాలా వాక్యాలు పాపులర్ అయ్యాయి. 'మమ్మల్ని మరో అంటే / మేం అయ్యాం అన్నందుకైనా మేం అలగా జనం అయ్యాము. (చిత్రం ప్రసాద్) 'వైతాళికుడవైరా ... (పగడాల నాగేందర్) వేపనిద్ర నెత్తిన వాక్యం / ఇనుపవలలు ఎన్నేయ్యగా వస్తున్నాం (అంబటి వెంకన్న) 'రక్తం కక్కేది మేమైతే / చెప్పుకొప్పుకుంటు వాడిది. కష్టగాదు మేమైతే / ముంగిపు ధర వసూల్ చేసేది వాడు' (కె. వెంకట్) 'సముద్రం మీద తెప్పలా తేలుతున్నా / అర్థంకాని జీవితంలో శ్వాసలా, మునుగుతున్నా / నేను అల్లిన బట్టల కండ్లల్లో, చిరిగినాయి నా రెండు కళ్ళే (ఎం. వెంకట్) మొరపెట్టిన బహుజనుల మనసులోని మాటలు.

విస్తృత దృక్పథంతో ఎక్బాలీశ్వర్ 'చివరి గుడ్లో పాట' (1998) చాసుల లింగారెడ్డి 'జలపాతంలోకి (1998)' వచ్చినవి. ఇదే సంవత్సరం నీలగిరి సాహితీ మంచి సైదులు సంపాదకత్వంలో సుంకిరెడ్డి నారాయణరెడ్డి పర్యవేక్షణలో ముస్లింవాద కవితా సంకలనం 'జలజలా' (1998) వచ్చింది. 1992 బాబ్రీ మసీద్ విధ్వంసంతో దేశంలో ముస్లింలు అభద్రతకు లోనయ్యారు. హిందుత్వ ఆధిపత్య ధోరణితో ముస్లింల అస్తిత్వం ప్రమాదంలో పడింది. వాటి అభివ్యక్తి జలజలా. 'ఈ దేశమంతా చుట్టుముట్టి, నా తల కింద పెట్టుకోడానికి. అది నా అయ్య జాగీరు కాదు' (గఫార్), 'నా తల్లి ఉగ్గుపాలతో కష్టాయమే తాగించిందో, మాపూర్వ చరిత్రనే ప్రశ్నించాడో, పరాయి వాడంటూ వాగుతూ ఉన్నాడు (గౌస్), ఒక మాసంగా వేళ్లాడే నెలవంకలుంటాయి, రెండు చంద్రుళ్ళ 'మెర్పులు'గా ముడుస్తున్నాం (స్కైబాబ)

కేంద్ర సాహిత్య అకాడమి అవార్డునందుకొన్న ఎన్. గోపి గారు 'కాలాన్ని నిద్రపోనివ్వను', బోయ జంగయ్య దున్న (1990), రంగులు (1994) చావులు(1996), తెలంగాణ వెతలు(1998), జాతర కథలు (2000), వసంతరావు దేశ్‌పాండే పత్తిరైతుల వెతలు వ్యక్తీకరించిన నవల- 'భూమి గుండ్రంగా ఉండాలి', గిరిజన ప్రజల సంఘర్షణ వివరించిన అడవి, ఊరు, మేడారం సమ్మక్క సారలమ్మ, కథాంశాల కావ్యాలలో ప్రత్యేకంగా చెప్పుకోదగ్గవి. డాక్టర్ ఉదారి నారాయణ గారి 'ఇరుప్పు వడారి' (కవితా సంకలనం), డాక్టర్ దామెర రాములు కోరస్, జయహో తెలంగాణ, నెత్తుటి వెన్నెల చెప్పుకోదగ్గవి.

దళిత కవులు వేముల ఎల్లయ్య, చిత్రం ప్రసాద్, వెంకట్ అన్నవైన తెలంగాణ భాషలో కవితలల్లారు. విప్లవ కవిత్వంలో భాగంగా నందిని సిధారెడ్డి, కందుకూరి శ్రీరాములు, దాసరాజు రామారావు, అల్లాజిపురం కిషన్, దేవపతి శ్రీనివాస్, పిట్టేశ్వరం నాగమ్మ శరవారగ్గ మొ|| కవులు తెలంగాణ పల్లెలు, అల్లకల్లోలం కావడాన్ని చిత్రించారు.

1996 లో మలిదశ తెలంగాణ ఉద్యమం ప్రారంభం కాగానే సాహిత్యరంగంలో కూడా అదే రీతిలో ప్రయత్నాలు జరిగాయి. కె. శ్రీనివాస్, సురేంద్ర రాజు, సంగిరెడ్డి, నారాయణరెడ్డి, నందిని సిధారెడ్డి, కాసుల ప్రతాపరెడ్డి, డా|| పల్లె సత్యనారాయణ తదితరులు కలిసి విడిగానూ చర్చలు చేశారు. అనంతరం 1998 నవంబర్ 1న 'తెలంగాణ రైటర్స్' పేరుతో అనేక మంది తెలంగాణ కవుల్ని ఆహ్వానించి చర్చలు నిర్వహించారు. 1999 జనవరి 11న జరిగిన సమావేశంలో కె. శ్రీనివాస్ ప్రవేశపెట్టిన ఆదాహన పత్రం మీద జరిగిన చర్చ అనంతరం సురేంద్రరాజు, సంగిరెడ్డి నారాయణరెడ్డి, అన్నె కలిత, మల్లేపల్లి లక్ష్మయ్య, పైలాపాలు కన్వీనర్లుగా

'తెలంగాణా సాంస్కృతిక వేదిక' ఏర్పడింది. అదే
సంవత్సరం నల్లగొండలో వేదిక తొలి రాష్ట్ర మహాసభ
జరిగింది. దీని ఫలితంగా తెలంగాణా తోవలు, దారి
వెలువడ్డాయి. నందిని సిధారెడ్డి గారి అధ్యక్షతన వేణు
సంకోజు గారు కార్యదర్శిగా తెలంగాణా రచయితల
'వేదిక', పేరుతో మరో సంస్థ ఏర్పడింది. ఈ వేదిక
తరపున అనేక సభలు నిర్వహించారు. 'సోయి'
అనే పత్రికను వెలువరించారు. ఇవి తెలంగాణా
సాహిత్య చైతన్య విస్తృతికి చాలా దోహదం చేసాయి.

ఈ పరిణామానికి సమాంతరంగా ఎంతో కవిత్వం,
ఎన్నో పాటలు, ఎన్నో వ్యాసాలు వచ్చాయి.
శివకుమార్, రఘునాథం, సుంకిరెడ్డి గారు రాసిన 'పల్లె
వలస' (1998-99) నందిని సిధారెడ్డి 'నాగేటి సాల్లల్ల
నా తెలంగాణ' పాట, గద్దర్, అందెశ్రీ, గూడ అంజయ్య
పాటలు, వైరెడ్డి కృష్ణారెడ్డి దోప్పులాట బాగా ప్రాచుర్యం
పొందాయి. వందలాది కవుల కవితలతో పొక్కిలి,
మత్తడి సంకలనాలు వచ్చాయి. ఈ రెండు తెలంగాణా
సాహిత్య చైతన్యానికి ప్రాతినిధ్యం వహించాయి. తెలంగాణ
తో వెల్లివిరుస్తున్న కవితా వైభవాన్ని తెలుగు సాహిత్యా
ముందు ఆవిష్కరించాయి. తెలంగాణా ఇతివృత్తంతో
సుంకిరెడ్డి (దారి), అల్లం నారాయణ (యాది-మనాది)
వెంకటేష్ (వర్షి) గ్నారా యాదయ్య (పరోక్షం) కాసుల
ప్రతాపరెడ్డి (సగటు) దీర్ఘ కవితలు వచ్చినవి. యెన్నం
ఉపేందర్, అన్నవరం దేవేందర్ తొవ్వ, నడక, అంటే
తోట, తేమ రెడ్డి, జూకంటి జగన్నాథం, దర్భశయనం
శ్రీనివాసాచార్యుల కవితలు - మంజీరా రచయితల
సంఘం వేసిన 'తెలంగాణా', నా తెలంగాణ' 'తెలంగాణ లెక్క'
(2002) సంపుటాలు వచ్చాయి. పై సంకలనాల్లోనూ, పొక్కిలి

సంకలనాల్లోనూ విడిగానూ తెలంగాణ కవిత్వాన్ని రాసిన. కవయిత్రులు ఎంతోమంది ఉన్నారు.

కోకాల బహుజన, తెలంగాణ అస్తిత్వ ఉద్యమ నేపథ్యంలో. డాక్టర్ రామ్మూర్తి 'బాటేనల్లాల్లి' 'పాలసాహితి' మునివి మేమే, మొగి సంకలనాలు ఎం. వెంకట్ (ప్రవ) (1999), వట్టి, వచ్చాయి. వెనుకబడిన కులాల అస్తిత్వవాద ఫలితంగా జూలూరి గౌరీశంకర్ సంపాదకత్వంలో వెంటాడే కలాలు - వెనుకబడిన కులాలు (2001), పుట్టపాలు సరస్వతి - పోలిగంటే, బాణాల శ్రీనివాసు - కుంపటి మొదలగు కవితా సంకలనాలు, తరువాత కాలంలో దాసోజు కృష్ణమాచారి - వన్నె, ఘర్ గోపాల్ - వులుపం జూలూరి గౌరీశంకర్ - మునిపుర్ర మొదలగు అనేక సంకలనాలు వచ్చాయి. ముస్లిం అస్తిత్వ ప్రవాహంలో అలా 'పానీపరక' వచ్చింది. స్త్రీవాద దృక్పథంతో షాజహానా, అనిశెట్టి రజిత మొదలైన వారు వచ్చారు. మందకృష్ణమాదిగ గారు నడిపిన 'మాదిగ దండోరా' ఉద్యమ ఫలితంగా వేముల ఎల్లయ్య గారి నుండి 'కక్క' (2000) సిద్ధి అనే నవలలు వచ్చాయి. భూతం ముత్యాలు - సూర, పుట్టుడు; సాదం కృష్ణ- 'బొంద' నవలలు రాసారు. సాధారణ స్త్రీవాద దృక్పథంతో జూపాక సుభద్ర, గోగు శ్యామల, జాజుల గౌరి, ముస్లిం స్త్రీవాద దృక్పథంతో షాజహానా ఇలా భిన్నంగా సాహిత్యం రాసారు.

మరోవైపు తెలంగాణ ఉద్యమం విస్తరించిన కాలం ఇది. గోపగాని రవీందర్ 2001 లో అంకురం, 2009లో నెగడు సంపుటాలు వచ్చాయి. కందుకూరి దుర్గాప్రసాద్ ఇసుక గొంతులు (2001 అక్టోబర్) వెలువరించారు. కూడ అంటున్నారు, ఈ ఊరు మనదిరో, ఈ వాడ మనదిరో అంటూ జిల్లాలో అన్ని ఊళ్ళు తిరిగి (ప్రచారం చేసారు. 'ఊరు మనదిరో' పాటలు పెట్టి కదలికలను చేసారు.

ఈ కాలంలోనే తెలంగాణ భాషలో రాయడం ఊపందుకుంది. అణచివేయబడిన తెలంగాణ భాష ఉవ్వెత్తున ఎగసింది. అవహేళనకు గురైన తెలంగాణ సంస్కృతి ఆరాధన మొదలయ్యింది. డా. చెరుకు సుధాకర్ తెలంగాణలొల్లి (2002) ఇందులో భాగం. మేరెడ్డి యాదగిరిరెడ్డి మట్టికథలు (2001), ఎన్.కె. రామారావు (విద్యుల్లత), గుడిపాటి (సహజీవం), కదిరి కృష్ణ (మలగం); కాసుల లింగారెడ్డి - ఎన్నాద్రి, షైబాబు - (జగనే కొరాలే, అలావా, మతన్), భైరెడ్డి కృష్ణారెడ్డి (ఖుర్షి - మూడు సంపుటాలు), అంబటి వెంకన్న (కుదురు, జిల్లేడుపూలు - 2005 వడిసెలు) వీనుగ నరసింహారెడ్డి (వేకి), పులిపాటి గురుస్వామి (చెమ్మ), సంకర రమేష్ (తల్లి కోడి పొద్దు) గ్వార యాదయ్య (గాటుందిప్పు) కందుకూరి దుర్గాప్రసాద్ (లోపిస్వప్నం) పగడాల నాగేందర్, బోధనం నర్సిరెడ్డి, సంపతి సోమయ్య (వేగుకాంత), జగన్‌రెడ్డి (వెన్నెలకిన్నెర), మద్దెల శాంతయ్య, పున్నమి అంజయ్య (వెన్నెల 2003) మొదలగు వారు ఎందరో ఉన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ఎందరో వాగ్గేయకారులు ఉద్భవించారు. బోయ జంగయ్య గారు ఈ కాలంలోనే 'జగడం' అనే మంచి నవల రాసారు. బొమ్మలు (2002), ఉప్పునీరు (2002), ఇప్పపూలు (2003), ఇమె (2004) అనే కథా సంపుటాలను కూడా వెలువరించారు. మునిమడుగుల రాజారావు 2005లో 'దుబ్బునది', 2009లో 'నేను ఎవరు' సంపుటాలు వచ్చాయి.

బోధనం నర్సిరెడ్డి రాసిన పేగుబంధం కథల సంపుటి ఈ దశాబ్దంలో మానవసంబంధాల్లో వచ్చిన మార్పును ప్రపంచీకరణ ప్రభావంతో కులవృత్తులు కుదేలయిన స్థితిని చక్కగా పట్టిస్తుంది. దేశపు ప్రకాష్ (1997), దేశవార్త (1999), ముదిగంటి సుజాతారెడ్డి (విసుర్రాయి,

మింగుతున్న పత్యం, వాన(ఏరువాగం); ఎలికట్టె శంకర్‌రావు, 'హరుడుబిడ్డ' (2005) దుబ్బుమట్టి (2010) కాసుల (పతాపరెడ్డి, ఒల్లన్న కథలు, వేణుసంకోజు - స్వర్గ(2008), శ్రీపతుల కృష్ణమూర్తి (స్వప్నం - సౌందర్యం 2009), యెన్నం ఉపేందర్ (ఎండమావి 2003) సైదిబాబు 'లోహం' 2004 కథలు పేర్కొనదగినవి. వర్గవైరుధ్యాల్ని బి(బ్రి)పస్తా ఎ. చెన్నయ్య 'కులం' రాసారు. బెల్లంకొండ రవికాంత్ ('మంటలదుఃఖం 2003) సైదాచారి (ఇమె సౌభాగ్య 2004); నేలం(మాయ 2009) - ఈ కాలంలో వచ్చిన సాహిత్యం వ్యక్తి అంతరంగాన్ని ఆవిష్కరించింది. ఇంకా అనేక మంది కవులు, రచయితలు ప్రత్యామ్నాయ ప్రతిభాలుగా సాహిత్యాన్ని వెలువరించారు. ఉదా- వేముల శివకుమార్ - నెగపువ్వు (1995)

బూరుగుల జగన్నాథం - పాలాటగరిగె, బొడ్డుతాడు, తెల్లకాంగు వాస్తోపిటగాహి.కౌమ్, వారువడి

అన్నవరం దేవేందర్ - వల్లుబండ, అవ్వ, నదంత, బొడ్డువల్లి బెల్లు

తైదల అంజయ్య - ప్రవాస

మంగారి రాజేందర్(జింబో) - జింబో కథలు (కోర్టు కథలు)

రెండక్షరాలు (కవితలు)

వైతన్య (ప్రకాశ్ - మూలపదార్థం

అరుణ్ (రెడ్డి రత్నాకర్ రెడ్డి) బొళ్ళ కవిత

జి.ఎస్ రాములు - బతుకు పోరు, స్మృతి, మమతలు - మానవ సంబంధాలు, వేపచెట్టు, తేనెటీగలు, బతుకు పయనం

నెల్లూరు (శ్రీనివాస్ గౌడ్ - బతుకుతాడు.

కాలువ మల్లయ్య - భూమిపుత్రుడు, సాంబయ్య చదువు, నవలలు మాట్లాడే బొమ్మలు ( ) అనేక (850 - కథలు)

సరిపల్లి కృష్ణారెడ్డి - ఉచ్చున

తాడిగిరి పోతరాజు - మట్టిబొమ్మలు

జి. వి. ఎన్. స్వామి - అందుబాటలు
కొండప్ప లక్ష్మీపతి - జీవనస్మృతులు
పెద్దింటి అశోక్‌కుమార్ - వలసబతుకులు, మాయిముంత,
జోలుబాయి (కథా సంపుటాలు)

బెజ్జారపు వినోద్ కుమార్ - సంతయం
కె. వి. నరేందర్ - అమ్మ, ఊరు, స్త్రీ, నీటియుద్ధం, బురదమ
జూకల్లి, బొంతపల్లి సుదర్శన్ - జీవపర్వం, తెలకట్టుడ
కథ, కవిత నాటికలు, నాటకాలు; నవలలు
ప్రొ. ఎన్. సత్యనారాయణ - సరిగమలు, ఉద్యమం, నెమళ్ళ
రేఖాచిత్రాలు, యుద్ధం
జరుగుతూనే ఉంది -

మాస్టార్జీ - పాటలు
ఇస్తారాజు - నేపథ్యం, దిశ
దిలావర్ - వెలుగుపూలు,
కస్తలా - మంచుబొమ్మ
కాండుకూట్ల రామచంద్రమూర్తి - ఆకాశం, కాలమేఘం (నవలలు)
జాతశ్రీ - ప్రగతిపథంలో పాలడురాళ్ళు
అఫ్సర్ - రక్తస్పర్శ
సీతారాం - కుప్పం కవితలు, ఇదిగో ఇక్కడిదాకా,
తండ్రి, మాలోకం
వంశీకృష్ణ - యాత్ర, దుబ్బవిత్తు, కొన్ని నేనులు,
వంశీకృష్ణ కథలు
యాకుబ్ - ప్రవహించే జ్ఞాపకం, సరిహద్దురేఖ -
ప్రసేన్ - ఇంకాప్పుంది, ఏదీకాదు.
విద్యాసాగర్ - దిష్టిబొమ్మ, గాలిపట్టు, వలంపు
సురారం శంకర్ - ఏవాకే అంటురద్దాం
అయినంపూడి శ్రీలక్ష్మి - అలలవాన
మోతుకూరి అశోక్ కుమార్ - పిట్టగూడు. కొల్లబోలోళ్ళం

వి. సూర్యప్రకాశ్ - మళ్ళీ సూర్యోదయం, కొత్త యుగం
కాగితం పువ్వు, పత్రహరితం,
→ నాళేశ్వరం శంకరం - దూదిమేడ
జాక్ష తారకం - నది పుట్టిన గొంతుక
సలంద్ర - వేడిగాలి, బావుగీతం
వల్లభాపురం జనార్ధన్ - యుగపు తాత శ్రీశ్రీ
రుష్ట్రభూష్ - విశ్వదర్శనం
మాపు చెన్నప్ప - అమృతాస్త్రాలు.
కొట్ల వెంకటేశ్వరరెడ్డి - గుండె కింద తడి, రహస్యాలు లేని వాళ్ళు
గోరటి వెంకన్న - ఏకునాదం మోత, రేలపూతలు, అలసెంద్రవంక
భీంపల్లి శ్రీకాంత్ - తెలంగాణ సోది
జంగం సత్యనారాయణ - అనల
జనజ్వాల - ఉరిపోసుకున్న శిరస్సులన్నీ
ఉంటుమరాజు నరసింగరావు - జిలుకరలు
కసిరెడ్డి వెంకటరెడ్డి - అయ్య, దయా! నీవెవు దయ్యమా!
పాలెంపల్లి గోపాలదాసు - 70 నవలలు, 100 కథలు
సర్వా సుధాకర్ - కోడలుపిల్ల (నవల)
కందుకూరి శ్రీరాములు (వయొలిన్ రాగమో, వసంత మేఘమో)
శివకుమార శర్మ - సముద్రదాహం, సింగిడి
రాజిరెడ్డి - వరదగూడు
వేముగంటి మురళీకృష్ణ -
కలువ కొలను రామ్మోహనరావు - అనావిష్కృతం, రోడ్డుమీది సూర్యుడు, వసంతమేఘం
కొండా యాదగిరి - తెలుగు భావకవిత, తెలుగు భావకవిత్వంపై జానపద ప్రభావం
పొట్లపల్లి శ్రీనివాసరావు - చైతన్య గీతికలు, మూడో కన్ను, మూడు స్వప్నాలు ఒక మెలుకువ
బన్న అయిలయ్య - రహస్యచిత్రం, నిప్పుకణిక
అన్వర్ - తలవంచని కెరటం

లాల్ మట్టి(కథలు), ముక్తి(కవితలు) కాంచనపల్లి
రాజేందర్ - వతెన్నిష్మపకం, మట్టిస్వరూపం, మధురిమ
గుడిసెల్లొరగిల - నేనొక నల్లమబ్బునవుతా, చెమటచెట్టు,
లొల్లివవ్వ, ఉసురు
(డా|| పెరుంబుదూరు లక్ష్మణమూర్తి - గోపికావల్లభ
అనుమాండ్ల భూమయ్య - వేయినదులవెలుగు ఇలా

ఎన్నో ప్రక్రియల్లో ఎన్నో పుస్తకాలు వచ్చాయి.
ఇలా నిరంతర ధారవలె నేటికీ అనేకమంది కవులు
తమ రచనలతో సమాజాన్ని ప్రభావితం చేస్తూనే
ఉన్నారు.

సమాజానికి తమవంతు హితవు చేకూర్చడంలో
కవులు, రచయితలు ఎప్పుడూ ముందుంటారన్నది
చరిత్ర రుజువు చేస్తున్న సత్యం

స్వతంత్రంగాను ద్వారా, గ్రంథాన్ని, చమత్కార నాయికలుగా కాక సక్రమంగా నాయికలుగా చిత్రించడం ద్వారా కొత్త పోకడలకు ప్రశస్తమైన సృష్టి సలిపారు అని చెప్పొచ్చు.

బమ్మెర పోతన (క్రీ.శ. 1400-1470). ఈ యుగంలో మూడవ సింగభూపాలుని (1425-1482) ఆస్థానం వాడు కాదన్న. వీరభద్ర విజయం, భోగినీదండకం, నారాయణశతకం, మహాభాగవతం అనేవి రచనలు. భోగినీదండకం లో సర్వ చారిత్రకాంశాలు కనిపిస్తాయి.

మల్లినాథసూరి: 15వ శ. [illegible] - [illegible] సింగభూపాలుని చే సత్కరింపబడిన గొప్ప వ్యాఖ్యాత. పంచకావ్యాలకు వ్యాఖ్య రాసిన మహామహోపాధ్యాయ మల్లినాథసూరి (14, 15 శ.) మెదక్ జిల్లా కొలిచెలిమ నివాసి. రఘువంశం, కుమారసంభవం, మేఘసందేశం, కిరాతార్జునీయం, శిశుపాలవధ, నైషధాలకు ఆయన రాసిన వ్యాఖ్యానాలు జగత్ప్రసిద్ధం, ఇవే కాక తంత్రవార్తికం, రఘువంశం, భట్టికావ్యం, విద్యాధర ఏకావళి, వరదరాజ తార్కికరక్ష, నిలోదయం, ప్రశస్తపాద భాష్యాలకు వ్యాఖ్యానాలు రాశాడు. తరళ, న్యాసకరణ, ప్రశ్నోత్తర, అమరపాది సర్వశాస్త్రాల్లో మహాపండితుడు. తండ్రి, కపర్ది గొప్ప పండితుడు. పెద్దభట్టు కుమారుడు కొలిచెలిమ కుమారస్వామి సోమపీఠి మరో గొప్ప వ్యాఖ్యాత. ప్రతాపరుద్రీయానికి వ్యాఖ్యానం రాశాడు. 'రత్నాపణం' దాని పేరు. మల్లినాథసూరికి ఇంకా ఎన్నో వ్యాఖ్యలు ఉన్నాయి. ఇతడు రామకొండ నివాసి. ఇతను బాల్యసంగ్రహ ఆదిహరుడు అనే పేరుతో వ్యాఖ్య రాశాడు.

రామకొండ (ప్రస్తుత) రావు మాధవ భూపాలుని ధర్మపత్ని నాగాంబిక మన తెలంగాణ్ని ఏలుతూ క్రీ.శ. 1429లో వేయించిన నాగారం శాసనం. దీనిలోని గన్నమనాథ కవి ఈ కాలపు మరొక ప్రసిద్ధ శాసనకవి. ఈ శాసనం కావ్య ధోరణిలో మంచి శైలిలో ఉన్నది. ఈ శాసనం మాధవభూపాలుని రాజ్యవైభవం తెలుపుతుంది.

నూతన కవి సూరన: ఇతడు నల్లగొండ జిల్లా వాడు. కాకతీయుల కాలంలో మునిగొండ గొప్ప శివక్షేత్రం. పృథ్వీశ్వర స్తుతి, గ్రంథాంతాల్లోని అంతఃస్సాక్ష్యాలను బట్టి ఇతనిది 1400-1480 నడుమ కాలం అని చెప్పవచ్చు. 'ధనాభిరామము' అనే కావ్యం మాత్రమే లభిస్తుంది. తెలుగు సాహిత్యంలో ప్రథమ

మొదటి కబ్బాల ప్రబంధం 'సిద్ధేశ్వరచరితం'. నిన్నం - సౌందర్యం ఈ రెండింటి లోపలికి ఏది ముఖ్యమో తెలియదనికి కష్టం కవి కల్పించాడు.

గౌరన కొడుకైన భైరవ కవి 1420 - 1475 మధ్య జీవించినట్లు తెలుస్తోంది. శ్రీరంగ మాహాత్మ్యం, రత్నశాస్త్రం, కవి గజాంకుశం (ఛందో (గ్రంథం) ఇతని రచనలు. తెలంగాణలో మొదటి కవిత్రయానికి చెందినవాడు.

అనంతామాత్యుడు (క్రీ.శ. 1435 ప్రాంతం. భోజరాజీయమనే కావ్యం, ఛందో దర్పణం (అనంతుని ఛందస్సు) రసాభరణం అనే అలంకార శాస్త్రం ఇతని రచనలు.

ఇతర భాగవత కవులు: భాగవత షష్ఠమ స్కంధ రచయిత ఏర్చూరి సింగన (1450 - 1500) నల్లగొండ జిల్లాకు చెందిన ఏర్చూరి వాడు. దశమ భాగవత కవి బొప్పరాజు (1540 - 1500) (పంచమ స్కంధ రచయిత). ఇప్పటి వరకు నారాయణశతకం పోతన రాసినట్టు ప్రసిద్ధి పొందింది. కాని అది మరొక భాగవత కవి వెలిగందల నారయ (కరీంనగర్ జిల్లా) అని పరిశోధకులు నిరూపించారు. నారయ 11, 12 స్కంధాలను అనువదించారు. పోతన అనువాదం చేయని భాగవత షష్ఠ, ఏకాదశ, ద్వాదశ స్కంధాలను రసవత్తరంగా అనువదించి శిష్యులను కనబరచిన కవి త్రయం [illegible]. వరాహపురాణం, మత్స్యపురాణం, నారసింహపురాణం.

పిల్లలమర్రి పినవీరభద్రుడు (క్రీ.శ. 1456 - 1490 - ఇతనిది నల్లగొండ జిల్లాలోని పిల్లలమర్రి. నివాసస్థలం కూడా ఇదే. ఇది రేచర్ల రెడ్డి వంశస్థుల రాజ్యానికి. నెల్లూరు వెళ్ళినా, విజయనగరం వెళ్ళినా తన స్వస్థలం మీద అభిమానం విడువలేదని చెప్పడానికి 'మహిత సుకవితాల పిల్లలమర్రి --- . నారసింహ (శృ.శా.1) అనే పద్యం నిదర్శనం. 'వాణి నా రాణి' అని సగర్వంగా చెప్పుకున్న మహాకవి. జైమిని అవతార దర్పణం, నారదీయ పురాణం, మాఘ మాహాత్మ్యం, మానసోల్లాస సారం, శృంగార శాకుంతలం, జైమినీ భారతం అనేవి ఇతర రచనలు. మహాభారతంలోని 'శకుంతల' కథను మూలంగా గ్రహించి మహాకవి కాళిదాసు నాటకం 'అభిజ్ఞాన శాకుంతలం' లోని కల్పనలను కొన్నింటిని అనుసరిస్తూ 'శృంగార శాకుంతలం' కావ్యాన్ని స్వతంత్రంగా విరచించాడు పినవీరన.

ఏకామ్రనాథుడు: క్రీ.శ. 1450 - 1550 ప్రాంతం. కాకతీయ చక్రవర్తుల మహోన్నత చరిత్రను, వంశోత్పత్తిని, వారి పూర్వీకుల క్రమాభివృద్ధిని వారి వైభవ వృత్తాంతం

ప్రాకారాలను, పరిపాలనా తీరును, గ్రామాంతరత్వాన్ని తెలియజేస్తున్నది.
ప్రముఖమైన తొలి తెలుగు చరిత్రకారుడు ఏకామ్రనాథుడు. ఇతని రచనలు
ప్రతాపరుద్రచరిత్రము, ద్వాత్రింశత్సాలభంజికల కథలు.

కాసె సర్వప్ప - సిద్దేశ్వర చరిత్రము ద్విపదలో రాయబడినది. దానికి మూలము ప్రతాపరుద్రచరిత్రము. దీనినే 18వ శతాబ్దపు పూర్వార్థంలో కూచిమంచి జగ్గకవి 'సోమదేవరాజీయం' అనే పేరుతో పద్యకావ్యంగా రచించారు.

కొరవి గోపరాజు క్రీ.శ. 1470 ప్రాంతం. ఇతని జన్మస్థలం వేములగల్లు. నిజామాబాద్ జిల్లా. భీమ్‌గల్ తాలూకాలోని నేటి భీమగల్లునే వేములపల్లి పాలించినట్లు తరువాత, తెలంగాణా సాంఘిక జీవితాన్ని విస్తృతంగా వర్ణించిన కావ్యం సింహాసన ద్వాత్రింశిక. ఇది కథాకావ్యం. సింహాసన ద్వాత్రింశికకు మూలం 'విక్రమార్క చరిత్ర' అనే సంస్కృత కావ్యం అయినప్పటికీ గోపరాజు కల్పనలు చేసి స్వతంత్ర కావ్యంగా రూపొందించడంతో ఆనాటి సాంఘిక జీవితాన్ని చిత్రించడం సాధ్యమయ్యింది. అంతేకాక కథలన్నిటిలో పూర్తిగా కొరవి గోపరాజు మనసులోతుల్ని, కలల్ని విశ్లేషించాడు. ఇట్లా అనేక కథల్లో తెలంగాణ గొప్పకావ్యాల్లో ఒకటిగా నిలిచిపోయింది.

పాల్కురికి తరువాత ఆయన మార్గంలో శైవసాహిత్యాన్ని విరివిగా రాసిన పిడుపర్తి కవులు ఈ యుగం వారే. వరంగల్లువాసి అయిన పిడుపర్తి 1వ బసవకవి పిల్లనైనారు కథ, బ్రహ్మోత్తరఖండంతో పాటు గురుదీక్షాబోధను రచించాడు. పిడుపర్తి సోమనాథుడు (క్రీ.శ. 1380-1440) నిజలింగ చిక్కయ్య కథ అనే యక్షగానాన్ని రచించాడు. 1వ బసవకవి కుమారుడు శివసోమనాథుడు (క్రీ.శ. 1510) పాల్కురికి సోమనాథుని పండితారాధ్యచరిత్రను పద్యకావ్యంగా రచించాడు. 'ప్రభులింగలీలలు' అనే ద్విపద కావ్యాన్ని కూడా రచించాడు. చివరి పిడుపర్తి శివబసవకవి (1వ బసవకవికి మనుమడు) శివసోమనాథునికి తమ్ముడైన పాలనార్యుని కొడుకు పద్యకావ్యంగా చెప్పినాడు.

అప్పకవి తొలి గ్రామమైన వేమాయిపల్లి (నవాబుపేట - నాగర్‌కర్నూల్ తాలూకా, మహబూబ్‌నగర్ జిల్లా) వాడు, అప్పకవి పూర్వుడు తిరుమల బుక్కపట్టణుడు కాలవ్యుతం కర్త ఈ ప్రాంతం వాడే. సకలధర్మసారం రాసిన త్రిలోకభేది రాచకొండ ప్రాంతం వాడు. కూచిరాజు ఎల్లన కవిపండిత పోషకుడు, క్రీ.శ. 15వ శ. చెందినవాడు, పద్మనాయక సంస్థానానికి చెందినవాడు. ఈ యుగంలో విలసిల్లిన సాహిత్యంలో వైవిధ్యం కనిపిస్తుంది. రాజుల మెప్పుకోసం కవులు అవధానం, సమస్యాపూరణం, గద్య, గోష్ఠి, బంధ, అక్షరచ్యుత, మాత్రాచ్యుత, చిత్ర, దిగ్బంధాదార్థ ప్రక్రియలను అనుసరించడంతో పద్యనాటక యుగం నుండే ప్రారంభమైంది.

4th Semester

# తెలంగాణ సాహిత్యం II



## కుతుబ్‌షాహీల యుగం

పద్మనాయక యుగం తరువాత తెలంగాణ సాహిత్యంలో కుతుబ్‌షాహీల యుగం చెప్పుకోదగింది. బహమనీ రాజ్యం 1500 ప్రాంతంలో ఐదు రాజ్యాలుగా రూపొందింది. అందులో కుతుబ్‌షాహీల రాజ్యం ఒకటి. తెలంగాణకు సంబంధించి నంతవరకు 1496 నుండే కుతుబ్‌షాహీల యుగంగా భావించవచ్చు. 'తెలంగాణ' అనే పదం వీళ్ళ కాలం నుండే బహుళ ప్రచారం పొందింది. వీరు సుమారు రెండు శతాబ్దాలు (1496-1687) తెలంగాణను పాలించి తెలుగుభాషా సాహిత్య సంస్కృతులను ఆదరించి తెలుగు ప్రజల అభిమానాన్ని పొందారు.

మహ్మద్ కులీ కుతుబ్‌షా (1580-1612)

సుల్తాన్ మహ్మద్ కుతుబ్‌షా (1612-1626) అబ్దుల్లా కుతుబ్‌షా (1626-1672) అబుల్ హసన్ తానీషా (1672-1687) వీరి పాలనలో భాషా సాహిత్యాలు చక్కగా విలసిల్లాయి. ఉర్దూ దక్కనీ ఉర్దూగా పేరుగాంచి గొప్పగా వికసించింది. హైదరాబాద్‌లో 38 వేల పుస్తకాలుగల గ్రంథాలయం ఉండేది. కుతుబ్‌షాహీలు తెలుగులో శాసనాలు వేయించారు. తెలుగుభాషను, కవులను, సంస్కృతిని ఆదరించారు.

ఇబ్రహీం కుతుబ్‌షా (క్రీ.శ. 1550-1580)

విజయనగర రాజుల దగ్గర ఏడేండ్లు ఆశ్రయం తీసుకున్న సందర్భంగా అక్కడ తెలుగు నేర్చుకున్నాడు. శ్రీకృష్ణదేవరాయల వలె యుద్ధసమయాల్లో, ప్రయాణాల్లో కవి పండితులను వెంటబెట్టుకొని వెళ్ళేవాడు. మల్కిభరాముడిగా ప్రసిద్ధి చెందాడు. అద్దంకి గంగాధరుడు, మరింగంటి సింగరాచార్యులు, కందుకూరి రుద్రకవి వంటి తెలుగు కవుల్ని పోషించాడు. ఇతడు తెలుగు స్త్రీ అయిన భాగీరథిని వివాహం చేసుకున్నాడు.

ఈ యుగంలో తొలిత కవి పింగాటి కవి చరిగొండ ధర్మన (1480-1530) చిత్రభారతాన్ని రచించాడు. ఇతడు ప్రబంధ రచనకు ఆద్యుడు. అంతకంటే ముందుగా ఉన్న నూతన కవి సూరన (1400-1480) కల్పిత కావ్యం అయిన ధనాభిరామం రచించాడు. పొదెట్టి లింగ కవి (15వ శ.) నవనాథ చరిత్ర, మల్హణ చరిత్ర, శంకర దాసమయ్య చరిత్ర, వీర సంగమయ్య దేవ చరిత్ర, శివ ప్రబోధము అనే ద్విపద కావ్యాలను రచించాడు.

కాకునూరి అప్పకవి పూర్వీకుల గ్రామం నాగర్‌కర్నూల్ కు చెందిన తెలకపల్లి. ఇదే గ్రామానికి చెందిన కాకునూరి సోమన్న (క్రీ.శ. 1525) కాశీకి వెళ్ళి వేదశాస్త్రాలు చదవడం, మధుర పండితులను ఓడించడం ఇతని ప్రత్యేకత.

చిత్రకవి పెద్దన (క్రీ.శ.16) కొల్లాపురం సంస్థానంలో గల వెల్లటూరు వాడు. లక్షణసార సంగ్రహం, హనుమంత శతకం, హనుమోదాహరణం ఇతని రచనలు. ఇతని కొడుకు చిత్రకవి అనంతకవి హరిహర శ్లేషోదాహరణం, మనుమడు చిత్రకవి వేంకటరమణకవి సాంబవిలాసం రచించారు.

తెలుగు సాహిత్యంలో తొలి నిరోష్ఠ్య రచన (దశరథ రాజనందన చరిత్ర), తొలి అచ్చ తెలుగు నిరోష్ఠ్య రచన (సీతా కళ్యాణం), తొలి త్ర్యర్థి, చతురర్థి (నల రాఘవ యాదవ పాండవీయం) రచన చేసినవాడు- ఆసూరి మరింగంటి సింగరాచార్యులు (1520-1590) తిరుసామ రచనకు కూడా ఇతడే ఆద్యుడు. ఇబ్రహీం కుతుబ్‌షాను మెప్పించి అగ్రహారాన్ని పొందిన సింగరాచార్యులు తారక బ్రహ్మ రామ శతకం, రామకృష్ణ

విజయము (ద్వ్యర్థి), ధనాభిరామం, ప్రేమాభిరామం అనే ద్విపద కావ్యాలు, ఇంకా ముప్పై వరకూ రచనలు చేశారు. 'శతఘంటావధాని', 'అష్టభాషా కవితా విశారదుడు', సింగరాచార్యుల అన్న మరింగంటి అప్పలాచార్యులు (క్రీ.శ. 1510-1580) కుతుబ్‌షాహీ ఆస్థానంలో ఉండేవాడు. పొన్నగంటి తెలగన్నను కావ్యరచనకు ప్రోత్సహించడమే కాక అతని చేత అమీన్‌ఖాన్‌కు కృతిని అంకితమిప్పించాడు. కాని ఇతని రచనలు తెలియవు.

మరుగునపడ్డ కవులలో గంగాధరయ్య (క్రీ.శ. 1525-1575) ఒకరు. గంగాధరయ్య వచనములు ఈయన రాసినట్లు ప్రసిద్ధి. మల్కిభరాముని మరొక ఆస్థానకవి అద్దంకి గంగాధరుడు. తపతీ సంవరణోపాఖ్యానం ఇతని రచన. దాదాపు ఇదే కాలంలో (1530-1580) సిద్ధరామకవి వ్యావహారిక భాషలో 'ప్రభుదేవర వాక్యం' అనే వేదాంత వచన గ్రంథాన్ని రచించాడు.

కందుకూరి రుద్రకవి ఈ యుగంలోని అగ్రశ్రేణి కవుల్లో ఒకరు. సుగ్రీవ విజయం, నిరంకుశోపాఖ్యానం, జనార్దనాష్టకం, బలవదరి శతకం, జనార్దనాష్టక స్తోత్రం, గువ్వలచెన్నని శతకం మొదలగునవి ఈయన రచనలు.

మహమ్మద్ కులీకుతుబ్‌షా కవితలు రాసేవాడు. ఉర్దూకవిత్వంలో లౌకిక భావన ప్రవేశపెట్టిన కవులలో కులీ మొదటివాడు. పల్లియన భారతీయ సంస్కృతులు, మతాల సమ్మేళనం, తెలుగుపదాలు, ఆచారవ్యవహారాలు, హోలీ, బతుకమ్మ పండగల ప్రస్తావన ఈయన కవితల్లో కనిపిస్తుంది. ఇతని కవితల సంకలనాన్ని 'దివాన్' అనే పేరుతో అతని అల్లుడు

సుల్తాన్ మహ్మద్ కులీకుతుబ్‌షా వెలువరించాడు. ఇది తొలి కవితా సంకలనం. కులీకుతుబ్‌షా కాల శిష్ట, నగ గోలకొండను కరణీకం చేస్తున్న సారంగు తమ్మయ్య (1580 ప్రాంతం) 'హరిభక్తి సుధోదయం' అనే గ్రంథానికి శ్రీకారం చుట్టాడు. వైజయంతీ విలాసం కూడా రచించాడు. కులీ ఆస్థానకవి, మిత్రుడు అయిన నేమలి కృష్ణమంత్రి (క్రీ.శ.1580-1612) రాజనీతి రత్నాకరాన్ని రచించాడు.

ఇదే కాలానికి చెందిన కామిరెడ్డి(1530-1600) చివరి తమ్ముడు రెండవ మల్లారెడ్డి రాజనీతి మల్లారెడ్డిగా ప్రసిద్ధుడు. ఇతడు ఎన్నో రచనలు చేసాడు కాని, షట్చక్రవర్తి చరిత్ర, శివధర్మోత్తరం, పద్మపురాణం అనే గ్రంథాలు మాత్రమే లభిస్తున్నాయి. కైరమర్తి వెంకటపతి, చంద్రాంగద చరిత్ర అనే రసవత్తర బంధ కావ్యంతో ప్రసిద్ధుడు.

సుల్తాన్ మహ్మద్ కుతుబ్‌షా తర్వాత రాజైన సుల్తాన్ అబ్దుల్లా కులీకుతుబ్‌షా సంస్కృత 'శుకసప్తతి'ని 'తూతీనామా' పేరుతో ఫారసీ లోకి అనువాదం చేయించాడు. ఇతనే 'సబ్‌రస్' (కామరూప కళాకథలు) అనే పేరుతో ఉర్దూలోకి అనువదింప చేసాడు. ఉర్దూభాషకు ఇతని కాలం 'స్వర్ణయుగం' లాంటిది. తొమ్మిది మంది ఉర్దూ కవులకు తన ఆస్థానంలో అత్యున్నత స్థానం ఇచ్చాడు. ఇతని ఆస్థానంలో ఎలకసమూర్తి లాంటి తెలుగు కవులు కూడా ఉండేవారు. క్షేత్రయ్య కీర్తనలను దర్శించాడు. అబ్దుల్లా ఫారసీ, తెలుగు, మరాఠీ భాషలలో కవిత్వం చెప్పేవాడు.

ఈ కాలంలో మరింగంటి వెంకట నరసింహాచార్యులు (హరివాసరమాహాత్మ్యం), చరిగొండ

నరసింహకవి (శశిబిందు చరిత్రం), రాజలింగకవి (కూర్మపురాణం), బమ్మెర కేసకవి - మల్లకవి, కోనేరాయకవి (ప్రద్యుమ్నోదయం), పిల్లలమర్రి వెంకటపతి (రాజేశ్వర విలాసం) గోపతి లింగకవి (చెన్నబసవ పురాణం) మొదలైన కవులున్నారు. ఓరుగల్లు వాస్తవ్యుడైన కాసె సర్వప్ప (1600) ఏకామ్రనాథుని 'ప్రతాపరుద్ర చరిత్రము' ననుసరించి ద్విపదలో 'సిద్ధేశ్వర చరిత్ర'ను రచించాడు. వ్యావహారిక భాషలో ఉండటం దీని విశేషం.

సురభి మాధవరాయలు (1620-1670)
చంద్రికా పరిణయమనే ప్రౌఢకావ్యాన్ని రచించాడు. ఇతని ఆస్థానకవి ఎలకూచి బాలసరస్వతి (1570-1650) రంగశాస్త్ర చింతామణి, చంద్రికా పరిణయం రచించాడని ప్రసిద్ధి. భర్తృహరి సంస్కృతంలో రచించిన శృంగార, నీతి, వైరాగ్య శతకాలను సుభాషిత రత్నావళి పేరుతో అనువాదం చేశాడు. యాదవరాఘవ పాండవీయం అనే త్ర్యర్థి కావ్యం కూడా రచించాడు.

కాకునూరి అప్పకవి (1600-1660),
అప్పకవీయం తో పాటుగ, సాధ్వీజన ధర్మం (ద్విపద) అనంతవ్రతకల్పం (కావ్యం) శ్రీశైలమల్లికార్జునిపై శతకం, అంబికావాదం (యక్షగానం) కవికల్పకం (లక్షణ గ్రంథం) మొదలైన ఇతర గ్రంథాలు కూడా రచించాడు. గోలకొండ నవాబు (సుల్తాన్: అబ్దుల్లా కుతుబ్‌షా - 1626-1676) నుండి ఛత్రచామరాది లాంఛనాలు పొందినవాడూ, దేవాద్రి (నల్లగొండ జిల్లా - దేవరకొండ) పాలకుడూ అయినవాడు సమాదరించిన కవి పొనుగోటి జగన్నాథాచార్యులు (1650 ప్రాంతం) రచించిన కుముదవల్లీ విలాసం లోని ఇతివృత్తం భక్త రామదాసు జీవితానికి దగ్గరగా ఉంటుంది. ఇది భక్తిరస ప్రధాన కావ్యం

కుతుబ్‌షాహీ వంశంలో చివరి రాజులైన అబ్దుల్లా కుతుబ్‌షా (1626-1672), అబ్దుల్ హసన్ తానీషా (1672-1687) ల వద్ద అధికారులుగా ఉన్న అక్కన్న మాదన్నల మేనల్లుడు కంచర్ల గోపన్న (భక్తరామదాసు). భద్రాచలం తహశీలుదారు అయ్యాడు. రామదాసు తాళ్ల సంకీర్తనాచార్యులలో బహుళ ప్రసిద్ధిగాంచాడు. ఇతడు రచించిన సంకీర్తనలు దేశీయరాగయతులను ప్రతీకవృత్తులున్నవి. ఇతని కీర్తనల వలెనే ఇతని దాశరథి శతకం కూడా ప్రసిద్ధం.

అబుల్ హసన్ తానీషా (1672-1687) పారసీ, తెలుగు, మరాఠీ భాషలలో కవిత్వం చెప్పేవాడు.. ఇతని కాలంలో ఉరుదూ రాజభాషగా పరిణతి చెందింది. అక్కన్న, మాదన్న, లింగన్నలను ముఖ్యులైన పదవులిచ్చి పరమత సహనం చూపి ఉదారస్వభావి అనిపించుకున్నాడు అష్టదిగ్గజాల్లో ఒకడైన తెనాలి రామలింగడు కాక మరొక తెనాలి రామలింగకవి (1666-1686) ఉన్నాడు. ఇతడు ధీరజనమన విరాజితం (పరిమళ చోళ చరిత్ర) అనే కావ్యాన్ని రచించాడు.

ఇంకా ఈ యుగంలో మారేపల్లి వెంకటనార్యుడు (1550), లక్ష్మీశకవి (1168) కాండ్రవేటి రామానుజాచార్యులు (1600) పెన్నలూరి వెంకటాద్రి (1625-1676- కామోదాహరణం, భువనమోహినీ విలాసం), విశ్వనాథయ్య (1650 - సిద్ధేశ్వర పురాణం - ద్విపద), వేములవాడ సోమనాథుడు, పెదపాటి ఎల్లన, అన్నంభట్టు (1650-1670- తర్కసంగ్రహం), కరూపరం కృష్ణమాచార్యులు (1650 - భగవద్గీత - ద్విపద) అత్తాను రామానుజాచార్యుడు (1600-శ్రీరుక్మిణీ కురవంజి) సింహాద్రి వెంకటాచార్యులు మరింగంటి వెంకట నరసింహాచార్యులు (1650-1720), పూసూరి కృష్ణయామాత్యుడు (భగవద్గీత యథార్థ్యానువాదం)

సురభి నర్సింగరావు, మోరవెల్లి కృష్ణప్ప, బోయనపల్లి కుమార వెంకటరాయలు (1650), చేకుమళ్ళ రంగరావు, రెడ్డి, మల్లారెడ్డి, కవితాంబిక శ్రీనివాసాచార్యులు (1664 ప్రాంతం), కొటికెలపూడి వీరరాఘవాచార్యులు (1663 - 1717), మోరవెల్లి నరసింహకవి (1670), జనంపల్లి హరిరాజగోపాలరావు (1676), శ్రీనాథుని వెంకటరామయ్య (1700 - అశ్వారాయచరిత్ర) అప్పరామానుజాచార్యులు మదిగొండ బ్రహ్మయ్యలింగం (1700 ప్రాంతం), మరింగంటి వెంకటాచార్యులు (1700 ప్రాంతం), మల్లికార్జున సిద్ధయోగి (1700 ప్రాంతం) అన్నమయ్య తరువాత ఎక్కువ కీర్తనలు (3476) రాసిన మట్టపల్లి వేంకటభూపాలుడు (1700 ప్రాంతం) ఉద్దమర్రి వెంకటరాయకవి (1700 ప్రాంతం) సిరిప్రగడ ధర్మన్న మొదలయిన ఎంతో మంది కవులున్నారు.

ఈ విధంగా ఎంతో మంది కవులతోనూ, అనేక భాషల సాహిత్యాలతోనూ, పరమత సహనంతోనూ కుతుబ్‌షాహీల యుగం విలసిల్లింది.

## అసఫ్ జాహీలు - సంస్థానాల యుగం

కుతుబ్‌షాహీల అనంతరం 1687 నుండి 1724 వరకు తెలంగాణా మొగల్ సామ్రాజ్యంలో భాగంగా ఉండి, 1724 లో అసఫ్‌జాహీల పాలనలోకి వచ్చింది. 1700 ల వరకు కుతుబ్‌షాహీల యుగంగాను 1700 అనంతరం వచ్చిన కవిత్వాన్ని అసఫ్‌జాహీల యుగంగా భావించవచ్చు.

1724 నుండి 1900 వరకు వచ్చిన సాహిత్యాన్ని ప్రాచీన సాహిత్యంగా భావించవచ్చు. ఈ కాలంలో దోమకొండ, జటప్రోలు, గద్వాల, వనపర్తి, సురవరం, మోరవెల్లి, ఆత్మకూరు, గోపాలపేట, పాల్వంచ, పాపన్నపేట, నారాయణపురం మొదలైన సంస్థానాలు ఆయా ప్రాంతాలను

పాలించినవి. తెలంగాణా సంస్కృతి నిర్మాణంలో ముఖ్యంగా సాహిత్య వికాసంలో పెద్ద పాత్ర నిర్వహించినది. మరువలేనిది. ఇవి వందలాది కవి పండితులకు ఆశ్రయం కల్పించడమేగాక, అనేక గ్రంథాలను ముద్రించినవి. తాళపత్ర గ్రంథాల్ని భద్రపరచినవి. దక్షిణాంధ్ర యుగంలో తంజావూరు, మధుర, పుదుకోట రాజ్యాలు పోషించిన పాత్రను తెలంగాణాలో ఈ సంస్థానాలు పోషించినవి. సంస్థానాలకు అవతల కూడా బోలెడంత సాహిత్యం వచ్చింది.

అనర్ఘరాఘవం - పద్యీకరణ - కాప్పారి సంజీవరావు
గౌడపురాణం - ద్విపద - మల్లికార్జున సిద్ధయోగి
నలచరిత్ర - సిరిప్రగడ ధర్మన
ముకుందవిలాసం - కాణాదం పెద్దన సోమయాజి (1762-93)
సీతారామాంజనేయ సంవాదం - పరశురాము పంతుల లింగమూర్తి
సృహాద్విశిష్టం - రామడుగు శివరామదీక్షితులు
సావిత్రీచరిత్ర - ప్రగడరాజు చెన్నకృష్ణకవి (1738)

వీరేగాక, కవితార్కిక సింహకవులు, తిరుమల బుక్కపట్నం కవులు, మరింగంటి కవులు, చౌతలపల్లి కవులు, ఖమ్మకంటి నరసింహకవి, శేషభట్టరు సింగరాచార్యులు (1742) రాపాక లక్ష్మీపతి (1765-95) కాణాదం, కొత్తపల్లి రామాచార్యులు, గార్గేయపుర సుబ్బశాస్త్రి, కామసముద్రపు అప్పలాచార్యులు, బోరవెల్లి శేషకవి, సోమనాథశాస్త్రి, నరసింగమయ్య లాంటి కవులను పోషించడమేగాక స్వయంగా కవి అయిన గద్వాల రాజు చిన్న సోమభూపాలుడు (1748-94) మొదలైనవారు పేర్కొనదగిన కవులలో కొందరు.

19వ శతాబ్దంలో వచ్చిన సాహిత్యాన్ని పరిశీలిస్తే రాజకీయ ప్రజాస్వామిక యుగానికి పూర్వరంగమేర్పడటానికి దారులు వేసాయా అనిపిస్తుంది. అచలాత్మజాపరిణయం (ఋక్కులపల్లి కిరీటి వెంకటాచార్యులు) తాలాంక నందినీ పరిణయం (మరింగంటి నరసింహాచార్యులు -1800-1880), రామకన్యా పరిణయం (వెల్లూరు నరసింగకవి -1860-1920) వంటి కావ్యాలు, 'శృంగార సుధా సముద్ర పూర్ణచంద్రోదయం (చెన్నూరి శేషాద్రి-1880) లాంటి శృంగార ప్రబంధాలు వచ్చినప్పటికీ, సామాన్య ప్రజలకు సన్నిహితమైన శతకాలు, యక్షగానాలు వెలకట్టలేనన్ని వచ్చాయి.

నరసింహశతకం, (ధర్మపురి శేషాచలకవి), శ్రీకృష్ణశతకం (నాకుత్సం నరసింహదాసు), ధర్మపురి రామాయణం, మైరావణ చరిత్ర, గయోపాఖ్యానం, శతకంఠ రామాయణం, ధర్మాంగద చరిత్ర, కూచకొండ రామాయణం మొదలైనవి; స్థానిక మహాత్మ్యాల్ని చిత్రించే స్థలపురాణాలు కొన్ని వచ్చాయి. తూము రామచంద్రారెడ్డి అలమేలు మంగాపరిణయం, వేములరామభట్టు గౌరీవిలాసం, అంతేకాక శిష్టకవులు సృష్టించిన కాల్పనిక కావ్య ప్రబంధాల్ని కాదని ప్రజలు తేవమానుత్తూ ఉండే సంఘటనల్ని, యథార్థజీవితాల్ని గేయాలుగా మలిచారు. స్థానిక వీరులైన వల్లపు మునాద్రి కథ, సర్వాయి పాపారాయుడు, బల్లారి కొండయ్య, సదాశివరెడ్డి కథ, బాలనాగమ్మ కథ, రాజా రామేశ్వరరావు కథ, రాణీ శంకరమ్మ కథ, మియాసాబ్గేయం, బెల్లాల చెరువు పాట, పండాలదండు, బతుకమ్మ పాట, అంకమరాజు కథ, దోపిడీ పాట మొదలైనవి ఈకాలంలో కనిపిస్తాయి.

సామాన్య ప్రజలకు సన్నిహితమైన కీర్తన సాహిత్యం ఎంతో వచ్చింది. కీర్తన కవి త్రయంగా పిలవబడే మన్నెంకొండ హనుమద్దాసు, రాకమచర్ల వెంకటదాసు, వేపూరి హనుమద్దాసులు ముఖ్యమైన సంకీర్తన కవులుగా పేరుపొందారు. మహంతమ్మ, శాస్త్రానుపేట రత్నమాంబ లాంటి కవయిత్రులున్నారు.

గవండ్లరాజలింగకవి, సుంకరనేని ఫణికుండలుడు, గడ్డం రామదాసు, మునిపంతులు, బెత్తూరు గంగాధరయ్య (1823) గుణ్ణరి ఎల్లాదాసు (1800-1860), దాంతర మల్లేశం (1870), తూము రామదాసు (1856-1904) లాంటి వెనుకబడిన కులాల కవులు వచ్చారు. నిమ్నకులాలకు చెందిన చింతపల్లి మున్న ఐద్దాసులాంటి కవి వచ్చాడు. బహుశా ఇతడు తొలిదళితకవి అయివుండొచ్చు.

గతంలోనే మొదలైన కులపురాణ సంప్రదాయం ఈ యుగంలో కూడా కొనసాగింది. జాంబపురాణం, మడేల్ పురాణం, మల్లన్న పురాణం, విశ్వకర్మ పురాణం, మేదరికథ, భావనర్షి (పద్మశాలి) కుమ్మరి పురాణం, గౌడ పురాణం, గొల్ల మల్లయ్యకథ, ముదిరాజ్ కులపురాణం మొదలైనవి వచ్చాయి.

ఈ విధంగా ఆధునికతకు పునాది వేస్తున్నట్లుగా ఈ యుగంలో సాహిత్యం వచ్చింది. ఎందరి ఆలోచనా ధోరణులను మార్చింది.

తడకమళ్ళ కృష్ణారావు 'రంగరాజ చరిత్ర' కంటె ముందరే 1866 లో 'నవల' లాంటి కంబుకంధర చరిత్ర, కామరూపకథ 1879 లో తెలుగు వెలుగు ముగదకథ అనే వచనరచనలను వెలువరించినారు. రంగరాజు కేశవరావు (1835-1905) పద్యాలు తెలంగాణాలో చదువుపట్ల పెరుగుతున్న ఆదరణను, ఆధునిక విద్య ప్రవేశించడాన్ని తెలియజేస్తున్నాయి.

తాడిపర్తి లక్ష్మణదాసు రచించిన 'ప్రహ్లాద నాటకం'(1882) యక్షగానమే అయినా కొంత ఆధునిక నాటక శైలిని సంతరించుకుంది. బండారు అచ్చమాంబ 1898లో ప్రేమ పరీక్షణం, ఎరువుల సొమ్ము బరువుల చేటు అనే కథలు రాసి ఆధునికతకు తెరతీసింది. సురభి కంపెనీ వారి ప్రదర్శనం కోసం తూము రామదాసు రచించిన కాళిదాస నాటకం (1899) తెలుగులో తొలి నాటకాల శైలిలోనే ఉంది.

1900-1945 : 1934 లో ముడుంబి రాఘవాచార్యులే కాక 1920 లోనూ గోలకొండ కవుల సంచిక వచ్చిన తరువాత కూడా తెలంగాణాలో కవులున్నారా అని కోస్తాంధ్రులు ప్రశ్నించినారంటే 'ఆంధ్ర సాహిత్య వీధులలో' తెలంగాణా కవులు నామమాత్రంగా ప్రస్తావించబడినారంటే తెలంగాణా కవులు ఆధునిక కాలంలో కూడా ఎంత వివక్షకు గురయినారో అర్థమవుతుంది.

నీలగిరి, తెలుగు (1922), గోలకొండ పత్రిక (1925), సుజాత (19[illegible]), దేశబంధు, తెలంగాణా, తెలుగుతల్లి, శోభ మొదలైన ఎన్నో పత్రికల్లో, గోలకొండ కవుల సంచికలో, కమ్మతెమ్మెర (1940), తొలిసంజ (1945), ఉషస్సు (1946) ప్రత్యూష (1950) మొదలైన సంకలనాల్లో కావుత్రాజు, మాడపాటి, బండారు అచ్చమాంబ, బూర్గుల రామకృష్ణారావు, మైలవరపు నరసింహశాస్త్రి, వేలూరి రంగధామనాయుడు, సురవరం, ఆదిరాజు, వెల్లాల, విద్రాల సోదరులు, మందడి వెంకటకృష్ణకవి,

బిరికెమరం వీరభద్రశర్మ, గవ్వ జానకిరామిరెడ్డి, ఒద్దిరాజు
రాఘవరంగారావు, సీతారామచంద్రరావు, కోదాటి రామకృష్ణ
రావు, వెల్దుర్తి మాణిక్యరావు, భవానీసింగ్ ఠాకూర్, సిద్ధప్ప
రాజయోగి, కె. ఎస్. జషువా, అమృతలతా, గార్లపాటి
రాఘవరెడ్డి, వెలగోటి ఆనందమాంబ, నందగిరి ఇందిరాదేవి,
సంగెం లక్ష్మీబాయి, సోమరాజు ఇందూబాయి, నీలకంఠ
చంద్రమౌళీశ్వర కవులు, ఆరిగె రామస్వామి, గవ్వ అమృతారెడ్డి,
వెల్దుర్తి కేశవస్వామి, భాగి నారాయణమూర్తి, పల్లా దుర్గయ్య,
పొట్లపల్లి రామారావు, ధవళా శ్రీనివాసరావు, వద్ధ్యా జానకీ
దేవి, వానమామలై జగన్నాథాచార్యులు, వరదాచార్యులు,
అడ్లూరి అయోధ్యరామయ్య, హీరాలాల్ మోరియా,
బూర్గుల రంగనాథరావు, నందగిరి వెంకటరావు,
కొసరెడ్డిపల్లి కృష్ణశాస్త్రి, సింగరాజు లింగమూర్తి,
[illegible]
[illegible]
దేవులపల్లి రామానుజరావు, పి. వి. రాజనరసింహం,
కవిరాజమూర్తి, బెల్లంకొండ చంద్రమౌళిశాస్త్రి, కాళోజీ
సోదరులు, సోమరాజు ఇందుమతీదేవి (ఇందూబాయి)
కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, కేశవపంతుల నరసింహ
శాస్త్రి, పెరవల్లి లింగయ్య, గడియారం రామకృష్ణశర్మ,
శేషభట్టర్ రామానుజాచార్యులు, సింగూరి జయరావు,
మామునూరు నాగభూషణరావు, భండారు వీరరాజేశ్వరరావు,
ఉదయరాజు శేషగిరిరావు లాంటి కవి రచయితలెందరో
ఉన్నారు.

దేశంలో ఇతర ప్రాంతాలలో వలెనే తెలంగాణ సాహిత్యంలోనూ 20వ శతాబ్ద తొలి దశకంలో ఆధునికతా వీచికలు వచ్చాయి.

ఈ శతాబ్దం మొదట పేర్కొనవలసింది బండారు అచ్చమాంబనే. 1901 లో లలితా శారదలు, 1902 లో ధనత్రయోదశి, అదే సంవత్సరం స్త్రీ విద్య అనే కథలు, 1903 లో 'అబలా సచ్చరిత్ర రత్నమాల' లో రుద్రమాంబ, గణపాంబల జీవిత చరిత్ర, 1904 లో బీదకుటుంబం అనే కథ రాసి ఆధునికతలో భాగమై స్త్రీ ప్రాధాన్యతకూ, స్త్రీ విద్యకు పట్టం కట్టింది.

1911 లో వంగాల కేశవదాసు కనకతార నాటకం రచించి ఆధునిక నాటక రచనకు పునాది వేశాడు. మాడపాటి హనుమంతరావు 'మల్లికాగుచ్ఛము' 1915లో వెలువడింది. ఆధునికతను, ప్రజాస్వామ్య తత్వాన్ని తెలంగాణ సాహిత్యంలో ప్రవేశపెట్టిన దార్శనికుడు సురవరం ప్రతాపరెడ్డి. హంవీరసంభవం, పద్మిని, ప్రేమార్పణం, ఉచ్ఛలవి, మొగలాయి కథలు, భక్తతుకారాం మొదలైనవి ప్రతాపరెడ్డి గారి రచనలు.

థామస్ గ్రే ఎలిజీని బూర్గుల రామకృష్ణారావు అనువదించారు. తెలంగాణ పరిశోధకులు ఆదిరాజు వీరభద్రరావు, రావిచెట్టు రంగారావు జీవితం, మిఠాయిచెట్టు, నవ్వుల పువ్వులు, రత్నప్రభ, ప్రాచీనాంధ్ర నగరాలు, తెలంగాణము మొదలైనవి ఆయన రచనలు. [illegible] (1896-1929) 1921 లో బాలికావిలాసం, శారదస్తుతిలో రాజ్యలక్ష్మి అనే నాటకాన్ని 1922 లో రచించారు.

ఒద్దిరాజు సోదరులు (ఒద్దిరాజు సీతారామచంద్ర రావు, రాఘవరంగారావులు) దాదాపు పది భాషల్లో పండితులు. సీతారామచంద్రరావు ఉత్సాహానందము, సమయ సమరము, కృష్ణస్తవము, శ్రీస్తుతి, సౌదామిని, ప్రేమప్రవాహము, రుద్రమదేవి (నవల), శౌర్యశక్తి (నవల), భ్రమర (నవల) రత్నాంగలి (నవల) మొదలగు రచనలు చేయగా, రాఘవ రంగారావు వరాహముద్ర, వీరావేశము (నవలలు), చాటువులు, కథలు రాసారు.

కంబాళ్ళ నరసింహమ్మ (1910-1950) లోనే 'జ్యోతిర్వతి' అనే నవలను రాశారు. 1927లో ప్రముఖమైన 'రాణి శంకరమ్మ జీవిత చరిత్ర' అనే లఘుకావ్యం, వనితా నడిమింటి వెంకటకృష్ణమ్మ రచించారు. ఇది దోమకొండ సంస్థాన పాలకులలో చివరివాడైన రాజా సోమేశ్వరరావు తల్లి 'రాణి రాజవ్వ' గురించిన స్మృతి కావ్యం. తర్వాతి కాలంలో లక్ష్మీబాయి కూడా తన తండ్రి వెంకటనారాయణరెడ్డి దేశాయి పై స్మృతి గీతాలను రాసింది.

అభ్యుదయ కవిత్వం కంటె ముందుగానే గోలకొండ పత్రిక 10-8-1927 సంచికలో 'శ్రమజీవికి సుఖం లేదని' మునిపల్లె పట్టాభిరామారావు రాశారు. అదే పత్రిక 18-9-1933 సంచికలో గొల్లవారి వెట్టిచాకిరి గురించి వేదనాత్మక కవిత వచ్చింది. 16-10-1933 సంచికలో నందిరాజు రాఘవేంద్రరావు రాసిన 'హరిజనుడ'నే కవిత వచ్చింది.

కరుణశ్రీ పుష్పవిలాపం (1932) కంటే ముందే అదే ఇతివృత్తంతో సుమవిలాపం (1925-29) కోదాటి రామకృష్ణారావు రాశారు. వీరే తెలుగు పత్రిక, నీలగిరి, సుజాత పత్రికల్లో 1925-29 మధ్య బాలస్వప్నం, కుసుమాభరణం, ప్రేమము, కవిత్వం పేర్లతో కవితలు రాశారు. 1926-30 మధ్యకాలంలో సుజాత, దేశబంధు, పత్రికల్లో కళంకం, హృదయ పరివర్తనం, భ్రమరము కాదు భ్రమ, ఇరువురు, పాపఫలము, పూర్ణిమ, మత్సర పిశాచము, దేవదాసి, పందెం అభిశాపం అనే కథల్ని రాసి జిల్లా కథారచనకు పుష్టిని కలిగించారు, బి. వెంకోబారావు.

1934కు ముందే ఎస్. బి. సీతారామారావు 'గరీబోళ్ళు' అనే కథను రాశారు. ఇది తెలంగాణ భాషలో రాసిన తొలి కథ అని విమర్శకుల అభిప్రాయం. 1935

గోలకొండ పత్రికలో మాటూర్సు వెంకటేశ్వరరావు, నారయణి యాత్ర వచ్చింది. పులిజాల గోపాలరావు సాంఘిక ఇతివృత్తంతో కవిత్వం, 'తెలుగు పొలము' ఆంధ్రోద్యమ ప్రభావాన్ని తెలుపుతుంది. నరసయ్య గుప్త హరిజన, వెనుకబడిన కులాల వారికి విద్యాబోధన చేసి వారు ఉన్నతిలోకి రావడానికి దోహదం చేసారు. అందుకోసం గేయనాటకలు, చిత్రకథలు రాసారు. నవలూరి లక్ష్మీ నరసింహాచార్యులు 'ఎగిరే పక్షులు' అనే నవలను, మునగాల సంస్థాన చరిత్రను రచించినారు. పిలివెల్లియల్ల బొద్దాయి వంటి సాంఘిక నాటకాలను రాసారు. శేషభట్టర రామానుజాచార్యులు రచించిన ప్రాకృత దాంపత్యం, తాలినాటి నవలల్లో పేరొందదగినది. ఒటార్ల రంగనాథరావు మరో తాలితరం కథారచయిత. వీరి కథలు 1940-56 మధ్య సుమారు 15 ప్రచురితమయ్యాయి. ఆరు కథల సంపుటి 1943లో వాస్తవికగా వెలువడింది.

ఆంధ్రమహాసభలు పులిజాల వెంకటరంగారావు గారి అధ్యక్షతన జరిగినవి. వీటి ప్రభావంతో తెలంగాణా ప్రాంతస్థాయి రచయితలలో భావన వ్యాప్తి అయ్యింది. ఆ ప్రభావంతో టి. ధర్మాచార్యులు (1900-1960) "కష్టమున పోతన భీమసాహ్యములు పుట్టి వర్ధిల్లిన పుణ్యభూమి వీర రాజన్యులను గల్గ వెలయు భూమి." అనే పద్యాలను రచించారు. 'బాల్య వివాహముల్ విడువవలయు, విధవల పెండ్లి గావింపవలయు' అని పులిజాల వెంకట రంగారావు గారు రాసారు. 'మాలలనంటుగరావని / గోలూనర్చెద రేలా గొప్పరనిపెన్, మాలల గోసిన రక్తము, నీలోనను పాలు గలవె నిజముగ నరుడా' అన్న ఎస్. జగన్నాథం పద్యం ఆనాటి గాంధీ, భాగ్యరెడ్డి వర్మ, అంబేద్కర్ల ప్రభావఫలితం.

ఆంధ్రదేశం మొత్తంలో పేరుగాంచినవాడు కోదాటి నారాయణరావు(1914) జాతీయోద్యమం, గ్రంథాలయోద్యమం, ఆంధ్రమహాసభ, స్టేట్ కాంగ్రెస్ ఉద్యమం, భూదానోద్యమం, సహకారోద్యమం వంటివాటిలో ప్రధాన పాత్ర పోషించాడు. అనేక పత్రికల్లో వందలాది వ్యాసాలు రాసాడు. ప్రగతి, బాలసరస్వతి పత్రికలు నడిపాడు. ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపకుడు. ఇన్ని కార్యక్రమాల్లో తలమునకలై ఉండికూడా హైద్రాబాద్ రాజకీయ సంఘటనలు, శాసనసభ, హైద్రాబాద్ స్టేట్ కాంగ్రెసు విధానం, కథలు, గేయాలు, పద్యాలు, నాటకాలు రాసారు.

కోస్తాంధ్రలో బ్రహ్మసమాజం ప్రభావం ఉండగా తెలంగాణలో ఆర్యసమాజం ప్రభావం బాగా పడింది. ఈ ప్రభావంతో పాశం నారాయణరెడ్డి(1909-1982) దయానంద సరస్వతి జీవిత చరిత్ర (బుర్రకథ), త్యాగమూర్తులు, సదాశివరెడ్డి(పద్యకావ్యం) రచించాడు. మిత్ర ధర్మం కోసం నిజాంను ఎదిరించిన పాపన్నపేట సంస్థానాధీశుడు సదాశివరెడ్డి గురించి కావ్యం రాయడాన్ని తెలంగాణ జాతీయోద్యమంలో భాగంగా భావించాలి.

ఆంధ్రమహాసభల్లో రైతు సమస్యను లేవనెత్తడం వల్ల చాలామంది రైతులమీద కవిత్వం రాసారు. అట్లా బోయినపల్లి విశ్వనాథరావు (1880-1940) 'నిష్ఠురమూర్తి భావములకు తలగదన్ని, ఫలంబుగానికే దైవము దక్కె దినకరులు వృథా, పరికించుము దీనకర్షకా' అని పద్యాలు రాసారు. వెల్దుర్తి మాణిక్యరావు గోలకొండ పత్రిక సహసంపాదకునిగా పనిచేయడమే గాక పలు రచనలు చేసారు. 'దయ్యాల పన్నడ' (గ్రామ్యభాషలో రచించిన నాటిక) 'మాణిక్యవీణ' అనే కవితా సంకలనాన్ని రచించారు. ఈయన రచించిన రైతు పుస్తకాన్ని నిజాం ప్రభుత్వం నిషేధించింది.

గర్శపాటి రాఘవరెడ్డి (1895) మహాభారతంలోని కథ ఆధారంగా ఇత్యాప్రయాణాలలో సావిత్రి, రతీ విలాపం (పద్యకావ్యాలు), గేయాలు, కథలు నాటకాలు రచించారు. వాళ్ళల్లో మొదటివైనవారి గురువు. వాళ్ళల్లో ఆంవేశ్వర రావు (1908) ఆంధ్ర, ఆంగ్ల భాషలతో పాటు ఉర్దూ, అరబ్బీ, పార్శీ భాషలలో మంచి పండితుడు. ఆనాటి తెలంగాణా కవుల్లో చాలామంది కేవలం కవిత్వానికే పరిమితం కాక వివిధ ఉద్యమాల్లో పాల్గొన్నవారే. అట్లాంటి వారిలో గంగులశాయిరెడ్డి ముఖ్యమైనవాడు. ఆంధ్రమహాసభ కార్యక్రమాల్లో గ్రంథాలయోద్యమంల్లో పాల్గొన్నాడు. జైలుకెళ్ళాడు. దళితుల కోసం స్కూల్, హాస్టళ్ళు నడిపించారు. 1927-1934 మధ్య ఆయన రాసిన కాపుబిడ్డ గొప్ప సాంఘిక కావ్యం.

ఆర్యసమాజ భావాలతో ప్రభావితుడైన మంత్రి ప్రగడ వెంకటేశ్వరరావు జాతీయగేయాలు (1939) రచించారు. ధరణికోట శ్రీనివాసరావు గొప్ప కథకుడు. 1936లోనే పురానాగరానా కథాసంపుటి వెలువరించారు. ఇవే కాక కాంతం కథలు, అన్నంలోకి, మాయింట్లో అనే కథాసంపుటాలు ఆయన వెలువరించారు. ఆనాటి తెలంగాణ జీవితాన్ని పేదల కడగండ్లను చిత్రించారు.

1946-1956 మధ్యకాలంలో కమ్యూనిష్టు భావజాలం సాహిత్యంపై ప్రభావం చూపింది. 'బండెనక బండిగట్టి, పదహారు బండ్లు గట్టి' అనే పాటూనా సాయుధ పోరాటాన్ని యాదగిరి ఉర్రూతలూగించారు. 1944 వరకు హరికథలు చెప్పుతున్న సుద్దాల హనుమంతు సాయుధపోరాటం ప్రభావంతో పంథా మార్చుకొని సాయుధ పోరాటాన్ని ప్రభావితం చేసాడు. 'పసులగాసే పోరగాడా' పాటు వంటివి తెలంగాణ అంతటా మారుమోగినవి.

తెలంగాణా గోళీగా మొత్తం ఆంధ్రదేశంలో ప్రసిద్ధి గాంచిన వట్టికోట ఆళ్వారుస్వామి (1915-61) అతి చిన్న వయసులోనే అనేక రచనలు చేసారు. 1934-40 ల మధ్యకాలంనాటి తెలంగాణా జీవిత సంఘర్షణను చిత్రించే ప్రజల మనిషి (1955) రాసినా 1940-45 ల కాలంనాటి తెలంగాణా జీవితాన్ని చిత్రిస్తూ గంగు నవల రాసినా జైలుకెళ్ళినా తెలంగాణా చైతన్యాన్ని నిలబెట్టడం తెలంగాణాలో అభ్యుదయ భావాలను వ్యాప్తి చేయడం అనే లక్ష్యంతోనే.

మరో అభ్యుదయ రచయిత కాంచనపల్లి చిన వెంకటరామారావు. అరుణరేఖలు (1955) అనే కవితా సంకలనాన్ని, 'మన ఊళ్ళో కూడానా' అనే కథల సంపుటిని వెలువరించాడు. ఈయన కవిత్వం, కథలు తెలంగాణా సాయుధ పోరాటాన్ని చిత్రికే పట్టినవి. ఆవుల పిచ్చయ్య (1946-48) మధ్య ఎన్నో కథలు రాసారు. కూలిగింజ ఇచ్చి తాలుగింజ లాగిన జమీందార్, దొర, ఊరేగింపులు, వెట్టిచాకిరి, దినచర్య లాంటి కథలు, భూస్వాముల ప్రభుత్వాధికారుల దౌర్జన్యాలను, తెలంగాణా సాయుధ పోరాటాన్ని బలంగా చిత్రించినవి. తెలంగాణా సాయుధ పోరాటంలో స్వయంగా పాల్గొన్న మరో కవి రావెళ్ళ వెంకట రామారావు.

సురవరం ప్రతాపరెడ్డి వెట్టిచాకిరి మీద దండకం రాసాడు. 'అణగియుండిన ఆంధ్రతేజము, ఆరిపోవగ లేదటంచని, అదనెరింగిన ... అని ఏటూరి సత్యనారాయణ రావు ప్రజలను మేల్కొలిపారు. గవ్వా మురహరరెడ్డి 'పతితుడు' అనే కావ్యంలోను, ధవళా శ్రీనివాసరావు 'జ్యోతి' అనే కవితలోను ఆనాటి స్థితిని చిత్రించారు. పొట్లపల్లి రామారావుగారు ఆత్మవేదన, చుక్కలు, ప్రజాబాకీ జైలు (కథలు)

మాన్యూరు(నవల) వెలువరించారు. 'నా తెలంగాణా తల్లి కంజాతవల్లి; నా తెలంగాణా సీమ సౌందర్యసీమ; నా తెలంగాణ కోటిరత్నాల వీణ' మొదలైన వాక్యాలలో దాశరథిగారి తెలంగాణ ప్రీతి కనిపిస్తుంది. భాగి నారాయణమూర్తి, వెల్దుర్తి మాణిక్యరావు, వానమామలై వరదాచార్యుల కవితల్లో తెలంగాణ ప్రాంతీయాభిమానం కనిపిస్తుంది. ఎందరో ప్రముఖుల కథలు ఈ కాలంలో వచ్చాయి. హీరాలాల్ మోరియా ఉర్దూలోనూ తెలుగులోనూ రచనలు చేసిన సవ్యసాచి. జమలాపురం కేశవరావు మీద రాసిన 'మహాపథం, మిన్నేటి పూలు, నేనే భూదేవి బిడ్డను. ఇది కదనం - కదలండి, కావాలనేవి ఆయన రచనలు. గడీమెల్లు, తెగని గొలుసులు, జరిగిన యుద్ధము, వీరగాని విగ్రహాలు మొదలగునవి ఆయన నవలలు. భాగి నారాయణమూర్తి జయగంట, రుధిరరేఖలు, పద్మంకథలు, వీడనిలతలు, పరీక్ష, చదువు అనే రచనలు చేసారు.

వచన కవిత్వంలో వచ్చిన ఆలోచనాన్ని కుందుర్తి 'తెలంగాణ' అని ప్రసిద్ధి. కాని కవిరాజమూర్తి 'మహాంకదానికన్న' ముందు వచ్చింది. అబ్బూరి వరదరాజేశ్వరరావు వెలువరించిన ప్రతిష్ఠాత్మకమైన 'కవిత' లో చోటు చేసుకున్న ఏకైక తెలంగాణా కవి ఇతడు. ప్రసిద్ధ తెలంగాణా నాయకుడు జమలాపురం కేశవరావు గురించి హీరాలాల్ మోరియా ఉర్దూలో ప్రాసిన కావ్యాన్ని 'మహాపథం' పేరుతో తెలుగులోకి అనువాదం చేసారు.

తెలంగాణా సాయుధ పోరాటాన్ని జమీందార్ల జాగీర్దార్ల దౌర్జన్యాలను చిత్రించిన తెలంగాణేతరుల 'రథచక్రాలు' 'ఎర్రజెండాలు, మనకు తెలియని ఈయన రాసిన 'మట్టిలో మంచి మనుషులు' అనే నవల కూడా రాసారు. అంతేకాక దివ్యస్మృతి అనే జముకుల కథ, మార్పు అనే నాటకం, భక్తులు మొదలైన కథలు రాసారు. 'తిరుగుబాటు సాహిత్యంలో ధ్రువతార

అని దాశరథి గారి చేత ప్రశంసలు పొందారు.

వేముగంటి 1947లో రచనా వ్యాసంగానికి శ్రీకారం చుట్టి ప్రబోధం, అమరజీవి బాపూజీ, కవితాంజలి, నవమాల, ఆవేదన, వీరపూజ, మణికింకిణి, జీవనస్వరాలు అనే రచనలు చేసారు.

సారస్వత నవనీతం (సాహిత్య విమర్శ) హైదరాబాదులో స్వాతంత్ర్యోద్యమం తెలుగు సేవలో సాంస్కృతిక పునరుజ్జీవనం, పత్రికా రంగం లాంటి రచనలు చేసిన దేవులపల్లి రామానుజరావు సాంస్కృతిక సేనాని. పల్లా దుర్గయ్య గారు, పాలవెల్లి, గంగిరెద్దు, మాయరోగం, ప్రబంధ వాఙ్మయ వికాసము అనే రచనలు చేసారు. గూడూరి సీతారాం ఆనాటి కథారచయిత. లచ్చి, మారాజు, స్త్రీ స్వాతంత్ర్యం, నాలిగాని భయం మొదలైనవి వారి ప్రసిద్ధ కథలు. పి.వి. నరసింహారావు గారు విప్లవోద్యమ స్ఫూర్తితో రాసిన గొల్లరామవ్వ ప్రసిద్ధ కథ. మంగయ్య అదృష్టం వారి వ్యంగ్యాత్మక రాజకీయ కథ.

దాశరథి, సి. నారాయణరెడ్డి, వద్దూం వెంకటేశ్వర్, పల్లా దుర్గయ్య, పొట్లపల్లి రామారావు, పరిప జానకీదేవి, వానమామలై జగన్నాథాచార్యులు, వరదాచార్యులు, ఉత్పల సత్యనారాయణాచార్య, చక్రవర్తుల లక్ష్మీనరసమ్మ మొదలైన వారు అనేక రచనలు చేసారు. కపిలవాయి లింగమూర్తి గారు 'పాలమూరు జిల్లా విజ్ఞాన సర్వస్వం, వీరల, తిరుమలేశ శతకాలు (పద్య సంపుటి) కంకణగ్రహణం సమకాలీన స్పందన పూర్వకంగా రచించారు. వయ్యకుల రామారెడ్డి గారి దేవరకొండ దుర్గం ఆరోజుల్లో బహుళ ప్రజాదరణ పొందింది. చెరూరి గోపాలరావు గారు స్త్రీల దుస్థితిని 'అభాగిని' కావ్యంలో చిత్రించారు. అందె వెంకటరాజం గారు నవోదయం (1961) మణి మంజూష (1971) మానస వీణ (1993) వెలువరించారు.

దాశరథి రంగాచార్యులు చిల్లరదేవుళ్ళు, మోదుగుపూలు, మాయాజలతారు, జనపదం, మానవత, శరతల్పం, రానున్నది ఏది నిజం? మొదలైన వాటిని వెలువరించారు.

1965లో వచ్చిన దిగంబర కవిత్వం ఈ దశాబ్ది స్తబ్ధతను ఛేదించింది. నిఖిలేశ్వర్, చెరబండరాజు, జ్వాలాముఖి మొదలైన వారు ఈ కోవకు చెందినవారు. కోవెల సంపత్కుమారాచార్యులు, కోవెల సుప్రసన్నాచార్యులు చేతనావర్త కవులుగా ప్రసిద్ధిచెందారు. సాగర సంగీతం, వృషభపురాణం, గరుడ పురాణం, శతాంకుర, కన్నీటి కాలువ మొదలైనవి ఈ ఒరవడిలో వచ్చిన ఖండకావ్యాలు. ఈ కాలంలోనే నక్సల్బరీ ఉద్యమం (1967) తీవ్రస్థాయికి అందుకున్నది. 1968 నాటికి శ్రీకాకుళాన్ని తాకి తెలంగాణాకు అందింది. వరవరరావు, అశోక్, లోచన్, ఎక్స్‌రే, ఐ, కిషన్ తదితర 'తిరుగబడుకవులు' నక్సల్బరీ గాలులకు స్వాగతం పలికారు. 4/7/1970 విరసం ఆవిర్భావంతో జ్వాలాముఖి, నిఖిలేశ్వర్, చెరబండరాజు విప్లవకవులుగా పరివర్తన చెందారు. ఈ విప్లవోద్యమంతో సమాంతరంగా 1969లో తెలంగాణా రాష్ట్ర ఉద్యమం ఉద్భవించింది. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా 1956లో తెలంగాణా ఆంధ్రరాష్ట్రంలో విలీనం అయ్యింది. కోస్తాంధ్ర సంపన్నవర్గాలు, కమ్యూనిస్టులు తమ దీర్ఘకాలిక స్వార్థప్రయోజనాల కోసం బలవంతంగా ఈ విలీనాన్ని జరిపారు. అనుముల కృష్ణహరి, విప్పి సత్యనారాయణ, జగదీశ్వరస్వామి ఉద్యమానికి మద్దతుగా 'విప్లవశంఖం' (1969) అనే కవితాసంపుటిని ప్రచురించారు. బుఖ్రుద్దీన్, యాదగిరి 'విప్లవఢంకా' ను ప్రచురించారు. కేసిరెడ్డి, వెంకటరెడ్డి, శ్రీహరి/ఎస్. గోపి. డా. ఏ. లక్ష్మీనారాయణ, తెలిదేవర భానుమూర్తి, మంత్రి శేషభూషణరావు గార్లు ఉద్యమ చైతన్య గీతికలు రాసారు.

అనుముల కృష్ణమూర్తిగారు 'సరస్వతీ సాక్షాత్కారం' రాసారు. మరుగునపడిన తెలంగాణా కవులను, జానపద సాహిత్యాన్ని బిరుదురాజు రామరాజుగారు వెలికితీసారు.

1969 నుండి విప్లవోద్యమ సాహిత్యం ప్రత్యేకంగా వచ్చింది. విరసం వ్యవస్థాపక సభ్యులైన చెరబండరాజు పల్లవి, గమ్యం, కత్తిపాట, ముట్టడి అనే కవితా సంకలనాలను వెలువరించారు. నిఖిలేశ్వర్ మండుతున్నతరం, ఈనాటికి అనే కవితా సంకలనాల్ని వెలువరించారు. ఈ స్రవంతికి చిన్న మార్గంలో బోయజంగయ్య (నడుస్తున్న చరిత్ర - 1976) ఎన్. గోపి లాంటి కవులు పయనించారు. లోకం (1973) గొర్రెలు (1980) కథా సంపుటాల్లో పేదల సమస్యల ఇతివృత్తంతో బోయజంగయ్య వెలువరించారు. చెరబండరాజు కవిత్వాన్నే కాక, మల్లెపూవు వస్తోంది (1965), దారిపొడుగునా (1967) చరిత్ర పాఠాలు (1969), కథా సంపుటాలను వెలువరించారు. నిప్పురాళ్ళ ప్రస్థానం, మాపల్లె అనే నవలల్ని కూడా రాసి ఆయన తన బహుముఖీనత్వను చాటుకున్నారు. ఈ దశాబ్ద చివర్లో దేవరాజు మహారాజు 'కడుపుకోత' అనే కథా సంపుటిని వెలువరించారు.

1980 వ దశాబ్ది ప్రధానంగా విప్లవ దశాబ్ది. దాని తాత్వికత మీద ప్రశ్నలు వచ్చిన కాలం కూడా ఇదే! భూమి స్వప్నం, సంభాషణ, ప్రాణహిత మొదలగు సంకలనాలతో నందిని సిధ్ధారెడ్డి, గోదావరి లోయ నవ్వు, (1981), 'ఈనాటికి' నిఖిలేశ్వర్ (1984), ఫోర్త్ పర్సన్ సింగులర్ గుడిహాళం రఘునాథంగార్లు వెలువరించారు. అల్లం రాజయ్యగారు ఎనిమిది నవలలు, వందకుపైగా కథలు రాసారు. ఆచార్య రవ్వా శ్రీహరి తెలంగాణా భాష మీద ప్రేమతో నల్లగొండ జిల్లా మాండలిక పదకోశం (1986) తెలంగాణ మాండలికాలు కావ్య ప్రయోగాలు (1988)

3rd semester

# తెలంగాణ సాహిత్య చరిత్ర - I

వ్యాసు

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన సందర్భంలో తెలంగాణ సాహిత్య చరిత్రను పునః పరిశీలించవలసిన అవసరం, పునర్నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే ఆనాటి నేపథ్యంలో, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నప్పుడు, మన రాష్ట్ర, మన రాష్ట్రాల సంపదను కొత్త దృష్టితో చూడవలసిన బాధ్యత మనందరిపైనా ఉంది.

అందులో భాగంగా చరిత్రలోకి వెళితే సాహిత్యాంశాలు ఎన్నో తెలుస్తాయి.

## 1. ప్రాగ్ శాతవాహన యుగం

కరీంనగర్ జిల్లా కోటిలింగాలలో దొరికిన నాణేలను బట్టి, వారి పేర్ల అనంతరం, శాతవాహనుల కంటే ముందు గోబద, నారన, కంవయాస, సిరివయాస, సమగోప అనే స్థానిక పాలకులు కోటిలింగాల నుండి తెలంగాణను పాలించారని తెలుస్తుంది. కోటిలింగాల నాణేల మీద ఉన్న అక్షరాలు క్రీ.పూ. 3వ శతాబ్దికి చెందినవనీ, రాజుల పేర్లు తెలుగుభాషలో ఉన్నాయనీ, అలాంటి పేర్లు ఇప్పటికీ తెలంగాణా ప్రాంతంలో పెట్టుకుంటారని చరిత్రకారుల అభిప్రాయం. నారన్న, సామయ్య, గోపయ్య, సిరయ్య మొ॥ పేర్లకు ఉదాహరణ.

## 2. శాతవాహన యుగం :-

శాతవాహనులు మొదట తమ రాజ్యాన్ని కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్ లలో స్థాపించారు. తెలంగాణలో పాటు ఇతర తెలుగు ప్రాంతాలను, తెలుగేతర ప్రాంతాలను నర్మదా నది వరకు పాలించి శాతవాహనులు దక్షిణాపథ చక్రవర్తులుగా కీర్తించబడినారు.

శాతవాహనుల కాలంలో ప్రాకృతం రాజభాషగా క్రీ.పూ. 300 నుండి క్రీ.శ. 300 వరకు ఉన్నప్పటికీ గాథాసప్తశతి, లీలావతి, బృహత్కథలో తెలుగు పదాలు ఉండడాన్ని బట్టి, శర్వవర్మ, గుణాఢ్యుల సంవాదాన్ని బట్టి ప్రాకృత సంస్కృత భాషలకన్నా భిన్నమైన దేశభాష అనగా తెలుగుభాష వాడుకలో ఉన్నట్లు తెలుస్తుంది. పైగా ప్రజల వాడుకభాష అని, ప్రాకృతం అధికారభాష అని, ప్రాకృతం స్థానాన్ని క్రమక్రమంగా సంస్కృతం ఆక్రమించుకోవడం మొదలైందన్నదాన్ని గుణాఢ్య, శర్వవర్మల సంవాదం తెలియజేస్తుంది. శాతవాహనుల వెండి

వ్యాసుల

నాణేలు కొన్నింటిపై రాజుల పేర్లు రెండు భాషల్లో ఉన్నవి. అందులో ఒకటి ప్రాకృతం, మరొకటి గుణాఢ్యుడు బృహత్కథలో పేర్కొన్న దేశి భాషగా చెప్తున్నారు.

ఈ కాలంలో గుణాఢ్యుడు (క్రీ.పూ. 200 - 150) ప్రముఖ కథక మూలమైన 'బృహత్కథామంజరి' ని మెదక్ జిల్లా కొండాపురంలో ఉండి, పైశాచి భాషలో రచించాడు. వ్యాస వాల్మీకుల సరసన ప్రశంసించబడిన వాడు గుణాఢ్యుడు. తెలంగాణా మొదటి ఆఖ్యాత కవి గుణాఢ్యుడని చెప్తున్నారు.

<u>ప్రాకృతం – గాథాసప్తశతి</u> :- క్రీ.శ. 61, 66లో శాతవాహన రాజు హాలుడు సంకలనం చేసిన 700 పద్యాల ప్రాకృత గ్రంథం 'గాథాసప్తశతి'. ఇందులో 350 మంది కవులు ఉన్నారు. ఈ కవుల్లో కొందరు తెలంగాణా కవులు ఉండి ఉంటారు. పిల్ల, అత్త, పడ్డ, పల్లి, పొట్టు లాంటి పదాలున్న గాథలను రాసిన కవులను 'తెలంగాణా తొలితరం' కవులుగా చెప్తున్నారు.

## II. శాతవాహన అనంతర యుగం

శాతవాహనుల అనంతరం వివిధ ప్రాంతాల్లో ఇక్ష్వాకులు, వాకాటకులు, అభీరులు, బోధులు, బృహత్పలాయనులు స్వతంత్ర రాజ్యాల్ని స్థాపించారు.

ఇక్ష్వాకులు ప్రాకృతాన్ని పోషించినప్పటికీ, తెలుగుభాష కూడా ఆనాడు వాడుకలో ఉందనడానికి మహాతలవర, సిరి, ఖండ, చలికి, విషయ, అంక మొదలైన పదాలు ఉండటం నిదర్శనం.

ఇక్ష్వాకులతో సమానాంతరంగా ఉత్తర తెలంగాణను పాలించిన వాకాటకులు కవి పండిత పోషకులేగాక స్వయంగా కవులు కూడా. కాళిదాసు కొంతకాలం వాకాటకుల ఆస్థానంలో ఉన్నాడు. మేఘదూతం వాకాటక రాజ్యంలోని రామటేక్ లో (కరీంనగర్ జిల్లా రామగిరి లో అని కొందరి అభిప్రాయం) వుండి రచించాడు. రెండవ ప్రవరసేనుడు 'సేతుబంధ' అనే ప్రాకృత కావ్యాన్ని రచించాడు. సర్వసేనుడు 'హరివిజయం' (పారిజాతాపహరణ వృత్తాంతం) అనే ప్రాకృత కావ్యాన్ని రాసినాడు. ఇదే కాక గాథాసప్తశతిలో చేర్చబడిన గాథల్ని అనేకం రాసాడు. వాకాటకులు చిత్రకళ, వాస్తు, శిల్పకళలను ప్రోత్సహించినారు. అజంతా ఎల్లోరా గుహల్లో XVI, XVII అనే విహార గుహలు, XIX అనే చైత్య గుహలు వీరి

వ్రదిలి

కాలానికి చెందినవి.

వాకాటకులతో సమాంతరంగా రాజ్యపాలన చేసింది విష్ణుకుండినులు. విష్ణుకుండిన వంశ స్థాపకుడు మహారాజేంద్రవర్మ. వీరి రాజధాని నల్లగొండ జిల్లాలోని రామన్నపేట దగ్గర తుమ్మలగూడెం. విష్ణుకుండిన మాధవవర్మ (జనాశ్రయుడు) రచించిన 'జనాశ్రయ ఛందో విచ్ఛిత్తి' తెలంగాణలో లభ్యమైన సంస్కృత లక్షణ గ్రంథాల్లో మొదటిది. దీనిలో వివరించిన జాతి, ఉపజాతి పద్యలక్షణాలు తెలుగు ఛందస్సుకు దగ్గరగా ఉన్నవి. దీని బట్టి విష్ణుకుండినుల కాలం నాటికి తెలుగు కవిత్వం వర్ధిల్లిందని భావించవచ్చు. ఆనాడు తెలుగు ప్రజల భాషగా ఉంది కాబట్టి విష్ణుకుండినుల శాసనాల్లో తెలుగు పదాలు కనిపిస్తాయి.

## III చాళుక్య యుగం.

విష్ణుకుండినులను ఓడించి పశ్చిమ చాళుక్యులు ఆంధ్రదేశాన్ని పాలించారు. వీరిలో ఒక శాఖవారైన తూర్పు చాళుక్యులు కోస్తాంధ్రను పాలించగా, రెండవ శాఖవారైన బాదామి చాళుక్యులు (546-755) తెలంగాణ రాయలసీమను పాలించారు. వీరి తరువాత రాష్ట్రకూటులు 757-973, తరువాత కళ్యాణి చాళుక్యులు తెలంగాణను పాలించారు. ఈ యుగంలో ఎకువకాలం ఓఢ్రయ చాళుక్యులు, వేములవాడ చాళుక్యులు, ముదిగొండ చాళుక్యులు పాలించారు కాబట్టి దీనిని చాళుక్యయుగంగానే చరిత్రకారులు స్వీకరించారు. వీరి కాలంలోనే వచ్చిన క్రీ.శ. 674 నాటి గద్వాల సంస్కృత శాసనంలో తెలుగు పదాలు కనిపిస్తున్నాయి. బాదామి చాళుక్యులు సంస్కృతంతో తెలుగును సమాదరించారని తెలుస్తున్నది.

భవభూతి (680-750): ఆ కాలంలో తెలంగాణ నుండి వెలసిల్లిన ప్రసిద్ధ కవి భవభూతి. భవభూతి కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతీయుడు. కాలప్రియనాథుని భక్తుడు. కృష్ణయజుర్వేద తైత్తిరీయ శాఖకు చెందినవాడు. కాశ్యప గోత్రీయుడు. ఉదుంబర బ్రాహ్మణుడు. తాత పేరు భట్టగోపాలుడు. తండ్రి పేరు నీలకంఠుడు. తల్లి పేరు జతుకర్ణి. కాలప్రియ (కాంధార) లో తన మూడు నాటకాలు ఆడించాడు. విదర్భదేశం (ఉత్తర తెలంగాణ గోదావరి తీరం) లోని పద్మపురంలో నివసిస్తూ కాలని ప్రథమ ప్రయత్నంగా ఆడించడానికి గాంధారకు వెళ్ళాడు.

మృదుల

ఇతని కర్తృ ప్రతిష్ఠలు విని యశోవర్మ తన ఆస్థాన కవిగా నియమించు కున్నాడు. వ్యాస, వాల్మీకి, భారవి వంటి మహాకవుల సరసన ప్రశంసలు పొందిన వాడు భవభూతి. ప్రసిద్ధి పొందిన ఉత్తరరామచరితంతో పాటు మాలతీమాధవం, మహావీర చరిత్ర అనే నాటకాలను రచించాడు.

రాష్ట్రకూటులు - ముదిగొండ చాళుక్యులు - వేములవాడ చాళుక్యులు.

బాదామి చాళుక్యుల సామంతులయిన రాష్ట్రకూటులు బాదామి చాళుక్య రాజ్యాన్ని ఆక్రమించడంతో ఆ రాజ్యాంతర్భాగమయిన తెలంగాణ (6[illegible]6 - 973) కూడా రాష్ట్రకూటుల పాలనలోకి వచ్చింది. వీరు, కవి పండితులను ఆదరించారు. ఒకటవ అమోఘవర్షుడు స్వయంగా కవి, పండితుడు. ఇతను కన్నడ భాషలో 'కవిరాజమార్గ', 'రత్నమాలిక' అనే ఛందో గ్రంథాలను రచించాడు. రాజశేఖరుడనే సంస్కృత పండితుడే కాక అనేక మంది ప్రాకృత కవులు వీరి ఆస్థానంలో ఉండేవారు.

ముదిగొండ చాళుక్యులు: నేటి ఖమ్మం జిల్లాలోని ముదిగొండ, ఈ ఊరి పేరే వీరి ఇంటి పేరయింది. ముదిగొండ కొరవి సీమలో ఉంది. కొరవి సీమను విసురునాడనే మరో పేరుంది. నేటి ఖమ్మం, కృష్ణా జిల్లాలోని కొండపల్లి మొదలు వరంగల్లు జిల్లాలోని కొరవి వరకు వ్యాపించి ఉండేది. వీరు తూర్పు చాళుక్యుల సామంతులుగా ఉంటూ, వారికి [illegible], రాష్ట్రకూటులతో అనేక యుద్ధాలు చేశారు.

రాయలసీమలో క్రీ.శ. 575లో ధనంజయుని కలమళ్ల శాసనం - తొలి తెలుగు శాసనం కనిపిస్తుండగా, తెలంగాణలో వరంగల్ జిల్లా క్రీ.శ. 893/935 లో తొలి తెలుగు గద్యశాసనం కనపడుతుంది. దీనినే 'కొరవి శాసనం' అంటారు.

కుర్క్యాల కొంతభాగం 'శ్రీ విక్రమాదిత్య స్వాతంత్ర తనయుడైన అయ్య చాళుక్య భీమునకు తోడ కందర్పునకు .... నెవ్వ సాత్రంతా సమానుడైన 'జిలవి' ని చేసిన యుపకారంబున్ని కేం బ్రత్యుపకారంబు సేయవలయు గాన'' అనే అర్థంగా సాగే శాసనం 'సంస్కృత దత్త పదాల కూర్పులతో ఇందులోని వచన రచన [illegible] మధురంగా ఉంటుంది. ఈ శాసనం నన్నయ భారత రచనకు వంద సంవత్సరాల ముందుది. నన్నయ భారతంలోని పద్యగద్యాల శైలి ఈ శాసనం నాటికే స్థిరపడిందని తెలుస్తున్నది.

వేములవాడ చాళుక్యులు (క్రీ.శ.750-973): బోధన్, గంగాధర, వేములవాడలు కేంద్రాలుగా పశ్చిమోత్తర తెలంగాణా ప్రాంతాలను రాష్ట్రకూటుల సామంతులుగా పాలించిన వారు. తెలుగు, కన్నడ సాహిత్యాలలో ఆది గ్రంథాలనందించిన పంపనికి ఆశ్రయమిచ్చిన వారు వేములవాడ చాళుక్యులు. గోదావరి నదికి దక్షిణాన, మంజీర నది నుండి మహాకాళేశ్వరం పర్యంతం వ్యాపించి ఉన్న భూభాగం పోదనపాడుగా వ్యవహరింపబడింది. ఇదే సపాదలక్ష దేశం. ఇదే వేములవాడ చాళుక్య రాజ్యం. తరువాత కరీంనగర మండలం సబ్బినాడుగా, సబ్బిసాయిర మండలమని పిలువబడింది. వీరి ఏలుబడిలో రెండు శతాబ్దాలు ఉత్తర తెలంగాణా జిల్లాలను పాలించారని చెప్పుకోవచ్చు. వేములవాడ చాళుక్యరాజ్య స్థాపకుడు విన(క్రమా)యాదిత్య యుద్ధమల్లుడు (క్రీ.శ. 750-850)

వేములవాడ చాళుక్యులు కవి పండితులు. కవి పండిత పోషకులు. తెలంగాణాలో సాహిత్య వికాసానికి పాదులు తీసినారు. రెండవ అరికేసరి కవి. పండితుడు. పంపనికి ధర్మపురిని అగ్రహారంగా ఇచ్చాడు. కన్నడ, తెలుగు సాహిత్యాలలో ఆదికవి అయిన పంపడు ఇతని ఆస్థాన కవి. రెండవ అరికేసరి రెండవ కొడుకు రెండవ బద్దెగడు. సోమదేవసూరి కొరకు శుభధామ జినాలయమును నిర్మించినట్లు వేములవాడ శాసనం తెలుపుతుంది. సోమదేవసూరి బద్దెగుని విద్యాగురువు. ఈ బద్దెగుడే 'నీతిశాస్త్ర ముక్తావళి' గ్రంథకర్త. సుమతి శతక కర్త? కూడా. అని చరిత్రకారుల అభిప్రాయము.

కోస్తాంధ్రలో తెలుగు పద్యాలున్న మొదటి శాసనం క్రీ.శ.848 నాటి పండరంగని అద్దంకి శాసనం కాగా, తెలంగాణాలో క్రీ.శ. 940 నాటి కుర్క్యాల శాసనం తొలి పద్యశాసనంగా చెప్పొచ్చు. దీనిని రాయించిన వాడూ, వేయించినవాడూ పంపని సోదరుడైన జినవల్లభుడే. ఈ శాసనంలో మూడు కందపద్యాలతో పాటు సంస్కృత, కన్నడ పద్యాలు కూడా ఉన్నవి. నన్నయకు వందసంవత్సరాల ముందున్నవి ఈ పద్యాలు. కందపద్యాలు తెలుగు సాహిత్యంలో మొదటిసారిగా ఇక్కడే కనిపిస్తున్నాయి.

కన్నడ ఆదికవిగా, కన్నడ కవిత్రయంలో ఒకడిగా ప్రసిద్ధిచెందిన పంపడు (క్రీ.శ. 941 ప్రాం) తెలంగాణా వాడే. వేములవాడను పరిపాలించిన వేములవాడ చాళుక్యరాజైన రెండవ అరికేసరి

ఆస్థానకవి పంపన. కరీంనగర్ జిల్లా కుర్క్యాల శాసనం వేయించిన జినవల్లభుని అన్న ఈయన. ఈ పంప కవినే పద్మకవి అనే నామాంతరమున్నది. ఈయన కన్నడంలో 'విక్రమార్జున విజయం', 'ఆదిపురాణం' తెలుగులో 'జినేంద్ర పురాణం' రచించినాడు. కుర్క్యాల శాసనంలో సంస్కృత, కన్నడ, తెలుగు భాషల్లో ఏకకాలంలో కవిత్వం రాసేవారని అర్థం చేసుకోవాలి. ఆ విధంగా పంపకవి తెలుగులో కూడా కావ్యం వ్రాసి ఉంటాడని ఊహా చేయవచ్చు. ఆ కావ్యం పూర్తిగా లభ్యమయితే ఈ పంపకవే తెలుగులో కూడా 'ఆదికవి' కాగలడు. కాని జినేంద్ర పురాణం నుండి ఒకే తెలుగు పద్యమే లభిస్తుంది. ఈ ఒకే పద్యాన్ని చూసి ఆదికవి అనడం భావ్యం కాదు కదా!

జినవల్లభుని కాలం వాడూ, ప్రాంతం వాడూ అయిన మల్లియ రేచనను ఆదికవి అనవచ్చా? అంటే ఈయన రాసిన లక్షణ గ్రంథము తప్ప కావ్యం లభించడం లేదు. కాబట్టి ఈయనను ఆదికవి అనలేము కాని తొలి లక్షణగ్రంథకర్త అని చెప్పొచ్చు. ఈయన జైనుడు, వైశ్యుడూ అయినందు వల్ల రేచనకు తగిన గుర్తింపు రాలేదు. తొలినాటి జయంతి రామయ్య పంతులు దగ్గర నుండి నిన్న మొన్నటి కొర్లపాటి వరకు చాలా మంది 'కవిజనాశ్రయం' రేచన రచన కాదన్నారు. అంతర్గత ఆధారాలను బట్టి అది రేచన రచనే అని ఆరుద్ర నిర్ణయించారు. లక్షణ గ్రంథం రాయవలసిన అవసరమేర్పడిందంటే ఆనాడు చాలా కావ్యాలు వచ్చి ఉండాలి కాని అవేవీ లభించడం లేదు. శైవమతం చేసిన జైనమత విధ్వంసంలో జైన మతాన్ని అవలంబించిన ఎందరో తెలుగు కవుల రచనలు ధ్వంసమై ఉండవచ్చు. వైదిక మత పునరుద్ధరణలో కూడా అలాంటి కవులు నిరాదరణకు గురై ఉండవచ్చు.

సోమదేవసూరి క్రీ.శ. 950-968 ప్రాంతం: సంస్కృత సాహిత్యంలో ప్రసిద్ధిగాంచిన ఈ కవి ఉత్తర భారతం (గుజరాత్) నుంచి వచ్చి వేములవాడ చాళుక్యుల ఆశ్రయం పొందాడు. లభిస్తున్న ఆధారాలను బట్టి సోమదేవసూరి వేములవాడ చాళుక్యులకు మూడు తరాలు జైనగురువుగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇతని ప్రధాన రచన 'యశస్తిలక చంపువు' అనే సంస్కృత కథాకావ్యం. మారిదత్తుడనే రాజు యజ్ఞాన్ని చేయతలపెట్టి సుదత్తుడనే ముని బోధ వల్ల యజ్ఞాన్ని విరమించి జైనమతం స్వీకరించడం ఈ కావ్యంలోని ఇతివృత్తం. అనంతర కవులు ఈ కావ్యాన్ని అనుసరించడం ఇతని కవితా శక్తికి నిదర్శనం. ఇతడు నీతి వాక్యామృతమనే మరొక సంస్కృత

వ్రాదు

సంస్కృతంలో (గ్రంథాన్ని) రచించాడు. ఇతనే బద్దెగుడు 'నీతిశాస్త్ర ముక్తావళి' పేరుతో అనువదించి ఉండవచ్చునని సంగ్రాహకులు ఊహించారు. ఇతడే వేములవాడ చాళుక్యులలోని 2వ బద్దెగుడు (క్రీ.శ. 960-966) అని స్థిరీకరించారు, అయితే సుమతీశతకం బద్దెన కృతమా కాదా అనే విషయంలో భిన్నాభిప్రాయాలున్నవి.

నీతిశాస్త్ర ముక్తావళికి నీతిసార ముక్తావళి, బద్దెనీతి అనే పేర్లు కూడా ఉన్నాయి. ఇది మొదటి తెలుగు రాజనీతి గ్రంథం. ఇందులో 162 పద్యాలున్నాయి. రాజనీతి పద్యాలతో పాటు సాధారణ నీతిపద్యాలు కూడా ఉన్నవి. మడికి సింగన 'సకల నీతి సమ్మతం'లో ఇందులోని 38 పద్యాలు ఉదాహరించబడ్డాయి.

కల్యాణి చాళుక్యులు (క్రీ.శ 973-1189): రాష్ట్రకూటుల రాజ్యాన్ని రెండవ కర్కరాజు (972-973)ను రెండవ తైలపుడు క్రీ.శ. 973లో ఓడించి కళ్యాణి చాళుక్య రాజ్యాన్ని స్థాపించాడు. రాష్ట్రకూటుల రాజ్యంతో పాటు రాష్ట్రకూటరాజ్యంలోని రాయలసీమ, తెలంగాణాలు వీరి ఆధీనంలోకి మారాయి. వీళ్ళ తొలి రాజధాని మాన్యఖేటం, నల్లగొండ జిల్లాలోని కొలనుపాక వీరి [illegible] కేంద్రం.

కళ్యాణి చాళుక్యులు వీరశైవాన్ని అభిమానించారు. అలంపురం, కొల్లాపురం, కొలనుపాక, వేములవాడ, హనుమకొండలు శైవక్షేత్రాలు. శైవం వల్ల వర్ణ వ్యవస్థకు అంతకు ముందు ఉన్న ప్రాముఖ్యత అంతరించింది. సరిగ్గా ఈ కారణం వల్లనే, సంస్కృతం స్థానంలో దేశభాషలు క్రమంగా గౌరవాన్ని, రాజాదరణను పొందసాగినవి. ఈ పరిణామం వేములవాడ చాళుక్యులతో మొదలై కాకతీయులతో విస్తరించింది.

కందూరి చోడులు క్రీ.శ. 1040-1290: తెలంగాణ లోని నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి (పాలెం) వరకు గల భూభాగాన్ని కందూరి చోడులు క్రీ.శ. 1040 నుండి 1290 వరకు సుమారు రెండు వందల యాభై సంవత్సరాలు కల్యాణి చాళుక్యులకు, కాకతీయులకే సామంతులుగాను, కొంతకాలం స్వతంత్రంగాను పాలించారు. తెలుగు చోడ వంశంలోని ఒక శాఖ కందూరి చోడులు, కొలనుపాక, పానగల్లు, కందూరు, వర్ధమానపురం, కోడూరులు వీరి ముఖ్యపట్టణాలు. వీళ్ళు 40 శాసనాలు వేయించారు. వీరికాలంలో తెలుగు, కన్నడ భాషలకు బాగా ఆదరణ ఉండేది. రుద్రమదేవి పాలించే నాటికి తెలుగులిపి ప్రత్యేకతను సంతరించుకున్నది. ఈ కాలపు సాహిత్యభాష [illegible]

శాసనభాష 'వాడు' భాషగా ఉన్నది. ఈ కాలంలో వచ్చిన తొలి పద్యశాసనం అనుమల శాసనం. ఈ గోవేటూరు శాసనంలో అచ్చమైన తెలుగుభాష కనిపిస్తుంది.

కందూరి చోడులు మంచి కవిపండితులు. 1వ గోకర్ణుడు (క్రీ.శ. 1109 - 1136) 'గోకర్ణఛందస్సు' అనే లక్షణ గ్రంథం రచించాడు. అప్పకవి, కస్తూరి రంగకవి వీరిని పేర్కొన్నారు. ఇతని కాలంవాడే శాసనకవి త్రిపురాంతకుడు. ఉదయాదిత్యుడు క్రీ.శ. 1136 - 1176 ఉదయాదిత్యాలంకారం అనే లక్షణ గ్రంథాన్ని రచించాడు.

విరియాల కామసాని గూడూరు శాసనం (క్రీ.శ. 1000; నన్నయకు ముందే వృత్తపద్యాలు వాడబడిన తొలి శాసనం ఇది. విరియాల ఎఱ్ఱభూపతి భార్యయైన కామసాని, తన కుమారుడైన సూరభూపతి సాయంతో బేతరాజుకు శత్రువుల వలన కలిగిన ఆపద తొలగించి అతనిని కాకతీయ రాజ్యాధిపతిగా ప్రతిష్ఠితునిగా చేసిన విషయం తెలిపే శాసనమిది. ముదిగొండ చాళుక్యుల, తొలి కాకతీయుల ఘర్షణను తెలుపుతుంది.

మంథాన భైరవుడు: క్రీ.శ. 1000 ప్రాంతం: గోలకొండ సంచిక ప్రకారం ఈ కవి అలంపురం వాడు. క్రీ.శ. 1000 ప్రాంతం వాడు. ఇతని రచన భైరవ తంత్రమనే సంస్కృత గ్రంథం. దీనికే మరోపేరు మంథాన తంత్రం. హైదరాబాద్ లక్ష్మణరాయ పరిశోధక మండలిలో ఈ గ్రంథప్రతి ఉన్నది. భైరవుడు శైవుడు. ఇతడు అనేక తంత్ర గ్రంథాలు రచించాడు. ఇది 28 పటలముల గ్రంథము. 28 తాళపత్రాలలో ఈ గ్రంథమున్నది.

వైయూరు శాసనం క్రీ.శ. 1086: నల్లగొండ జిల్లా. నిడమనూరు మండలంలోని వైయూరులో లభించిన దానశాసనమిది.

వేములవాడ భీమకవి: చాళుక్యుల వేములవాడ భీమన తెంగి నన్నెచోడుని నాటికే వాడు. శ్రీనాథుడు తన పూర్వకవి ప్రశంసలో నన్నయకన్న ముందు వేములవాడ భీమకవిని పేర్కొనడాన్ని బట్టి, భీమన ఆదికవి ఏమో అన్న భావన కలుగుతుంది. ఇతడు రచించిన రాఘవపాండవీయం, శతకంఠ రామాయణం, నృసింహపురాణం లభించడం లేదు. నృసింహపురాణం నుండి కొన్ని పద్యాలు, కొన్ని చాటువులు మాత్రమే లభిస్తున్నాయి. భీమకవి వర్ణించిన 'చిత్రకూటం' పేరంనగర్ జిల్లాలోని

వృద్ధలి

రామగిరి (ప్రాంతం) అతని ప్రాంత అభిమానాన్ని సూచిస్తుంది.

శ్రీనాథుడు, కొరవి గోపరాజు, వెల్లంకి తాతంభట్టు, చిత్రకవి పెద్దన, లింగంగుంట తిమ్మన, అప్పకవి మొదలైనవారు చేసిన ప్రశంస, అతని కవితాశక్తికి మరొక నిదర్శనం. కానీ అతని కావ్యాలు దొరికే, అతని కాలం నిర్ధారణ అయితే తప్ప అతణ్ణి 'ఆదికవి' అనలేం.

గోవర్ధనుడు క్రీ.శ. 1109-1136 కాలం నాటివాడు. ఇతని రాజ్యకాలంలో కదంబపురమను పేరుగల కడమూరును పాలించే నవర్ధర చాళుక్య నాయకుడి ఆస్థానకవిగా త్రిపురాంతకుడున్నాడు. కడమూరు బ్రహ్మేశ్వరాలయం ముందుగల స్తంభంపై ఉన్న సంస్కృత శాసనం ఈ త్రిపురాంతకుడే రచించాడు.

ఉదయాదిత్యుడు క్రీ.శ. 1136-1176: వర్ధమానపుర (మహబూబ్‌నగర్ జిల్లా) రాజ్యపాలకుడు. ఇతని గ్రంథం ఉదయాదిత్యాలంకారం. ఈ గ్రంథం లభించడం లేదు గాని లక్షణ గ్రంథాలలో దీని పేరు ప్రస్తావించబడింది. ఇది కన్నడ గ్రంథమో, తెలుగు గ్రంథమో తెలియదు. నల్లగొండ సమీపంలోని పానగల్లు దగ్గర ఉదయసముద్రం త్రవ్వించినది ఇతడే. పండితారాధ్య చరిత్ర వలన ఇతడు మల్లికార్జున పండితుని సమకాలికుడని తెలుస్తున్నది.

నరహరి (సరస్వతీ తీర్థుడు) క్రీ.శ. 1142. ప్రసిద్ధ ఆలంకారికుడు మమ్మటుడు రచించిన 'కావ్య ప్రకాశిక'కు ఇతడు 'బాలచిత్తానురంజన' పేరుతో వ్యాఖ్య రచించాడు. ఇది మద్రాసు ప్రాచ్యలిఖిత గ్రంథాలయంలో ఉన్నది. స్మృతి దర్పణం, తర్కరత్నం ఇతని ఇతర రచనలు.

ఈ విధంగా చాళుక్యుల కాలంలో తెలుగు, సంస్కృత, కన్నడ భాషలలో శాసన సాహిత్యమూ, అలంకార ఛందో గ్రంథాలు విలసిల్లాయని చెప్పవచ్చు.

దేశి సాహిత్యానికి బాటలు పడ్డ వైనమూ గమనించవచ్చు. వారి శిల్పకాంక్షనూ మనం గుర్తించవచ్చు.

## కాకతీయ యుగం

కాకతీయులు రాష్ట్రకూటుల వంశానికి చెందినవాళ్ళు. కర్ణాటక నుండి ముందుగా తెలంగాణకు వచ్చి ఆ తరువాత యువరాజ్యంగ విస్తరించారు.

గణపతిదేవుడు: దక్షిణ భారతదేశాన్ని ఏలిన గొప్ప చక్రవర్తులలో ఒకడే గణపతిదేవుడు. క్రీ.శ. 1263 ముత్తుకూరు యుద్ధంలో తప్ప తన 63 ఏండ్ల పాలనా కాలంలో అపజయం ఎరుగని అప్రమేయుడు. ఇతడు క్రీ.శ. 1199 నుండి 1261 వరకు సామర్థ్యపు దండయాత్రలతో అనేకమందిని ఓడించి అఖిలాంధ్ర సామ్రాజ్యాన్ని ఏకచ్ఛత్రాధిపత్యం క్రిందకు తెచ్చిన గొప్ప రాజనీతి తంత్రజ్ఞుడు. తాత ప్రారంభించిన వరంగల్లు కోటను పూర్తిచేసి రాజధానిని ఓరుగల్లుకు మార్చాడు. ఇతని ఇద్దరి కూతుళ్ళు - రుద్రమదేవి, గణపాంబ. గణపతిదేవుడు రాజకీయ చతురతతో రుద్రమదేవిని తూర్పు చాళుక్య వంశపు వీరభద్రునకిచ్చి వివాహం చేశాడు. గణపాంబను కోట వంశపు బేతనకిచ్చి వివాహం చేశాడు.

రుద్రమదేవికి ముగ్గురు కుమార్తెలు. ముమ్మడమ్మ, రుద్రమ్మ, రుయ్యమ్మ. పెద్దకుమార్తె ముమ్మడమ్మ. ఈమె మహాదేవుని భార్య. వారి కుమారుడే ప్రతాపరుద్రుడు. ప్రతాపరుద్రుని కాలంలో కాకతీయుల అధికారం దక్షిణాదికి చేరటాన్ని ఒక వెలుగువెలిగింది. ప్రతాపరుద్రుని మరణంతో కాకతీయ వంశం అంతమైంది. ఆంధ్రదేశం ఢిల్లీ సుల్తాను రాజ్యంలో ఒక రాష్ట్రం అయ్యింది.

సాహిత్యం: మొదటి ప్రోలరాజు తర్వాతనే కాకతీయులు తెలుగులో శాసనాలు వేయించడం మొదలైనట్లు కనిపిస్తుంది. అప్పటిదాకా ఉన్న శాసనాలు కన్నడంలోనూ, సంస్కృతంలోనూ ఉన్నవి. రెండవ బేతరాజు (1076-1108) తొలుదొల్త తెలుగులో శాసనాలు వేయించాడు. అది విరియాల కామసాని గూడూరి శాసనం. క్రీ.శ. 1000

ఈ యుగంలో కనిపించే ప్రసిద్ధ శాసనకర్తలు అచింతేంద్రయతి (క్రీ.శ. 1150-1195) వెల్లంకి గంగాధర మంత్రి (క్రీ.శ. 1150-1195), నాగదేవకవి (క్రీ.శ. 1150-1195), బ్రహ్మశివకవి (12వ శతాబ్దం), మల్లుపరాజు (క్రీ.శ. 1181) కవిచక్రవర్తి (1199-1262) అభినవ మయూరసూరి (క్రీ.శ. 1245 ప్రాంతం) ఈశ్వర భట్టోపాధ్యాయుడు (క్రీ.శ. 1262)

తెలంగాణ సాహిత్యంలో కాకతీయుల కాలం స్వర్ణయుగం. ఈ యుగంలో మొదట కనిపించే ప్రసిద్ధకవి పాల్కురికి సోమనాథుడు. తొలిసారిగా స్వతంత్ర రచన చేసిన పాల్కురికి (1160-1240) తెలంగాణ సాహిత్యంలోనే కాదు తెలుగు సాహిత్యంలో ఆదికవి.

మృదుల

మాటేడు శాసనం (క్రీ.శ. 1120): కాకతీయుల మొదటి తెలుగు గద్యపద్యాత్మక శాసనమిది. కాకతి రెండవ ప్రోలరాజు మంత్రి అయిన వెమనలి గొడ్డమ నాయకుడు మహబూబాబాద్ తాలూకాలోని మాటేడులో శివాలయానికి, నారాయణునికి ఇచ్చిన దానానికి (దేవాలయం నిర్మించి) వేయించిన శాసనమిది. ప్రసంగవశాత్ ఇందు చంద్రగుప్తుల ప్రసక్తి వర్ణించబడింది. పరబ్రహ్మశాస్త్రి గారన్నట్లు ఇందులో కావ్యలక్షణాలు లేకున్నా, తొలి దశ కాకతీయుల కాలంలో ప్రోలరాజు కాలంలో తెలుగు కవిత తీరును తెలుసుకోవడానికి దోహదం చేస్తుంది.

రుద్రదేవుడు (మొదటి ప్రతాపరుద్రుడు) (క్రీ.శ. 1150-1195. తెలుగు 'నీతిసారం' సంస్కృత నీతిసారానికి అనువాదమో కాదో తెలియదు. ఇది ఎవరి కాలానిదో కూడ స్పష్టంగా తెలియదు. కానీ ఇంకొక కవి రాశాడని తెలిపేదానా దీని మొదటి ప్రతాపరుద్రుడే (వాస్తవంగా) రచించినట్లు బాగంటి నేపథ్యంగా అభిప్రాయం. మానవల్లి రామకృష్ణకవి సంస్కృత నీతిసారాన్ని కూడా రుద్రదేవుడే రాశాడని అన్నారు. నీతిసారం నుండి 111 పద్యాలను మడికి సింగన 'సకల నీతి సమ్మతం'లో ఉదాహరించాడు.

అచింతేంద్ర యతి (క్రీ.శ. 1150-1195: వేయి స్తంభాల గుడిలో రుద్రదేవుడు వేయించిన శాసనం రాసింది ఇతడే. దీనినే వేయి స్తంభాల గుడి శాసనం (1163) అంటారు. రామేశ్వర దీక్షితుడనే సంస్కృతకవి పుత్రుడు. అద్వయామృత యతికి శిష్యుడు. ఈ శాసనం కేవలం శాసనం కాదని ఇదొక చిన్న కావ్యమని ఆయన కావ్యశైలి వైదగ్ధ్యతలో అత్యంత మధురంగా సరళంగా ఉందని [illegible] ప్రశంసించారు. రుద్రభూపుడు ఏయే విజయాలు సాధించి స్వతంత్ర రాజ్యం స్థాపించాడో తెలిపే అద్భుత కవితాత్మక శ్లోకాలు ఇందులో ఉన్నాయి.

వెల్లంకి గంగాధర మంత్రి: క్రీ.శ. 1150-1195 కాకతి రుద్రుని మంత్రియైన ఇతడు వేయించిన శాసనాలు (1170) హనుమకొండలో ఉన్నాయి సంస్కృతంలోనూ కరీంనగర్ దగ్గర నగునూరులో ఒకటి తెలుగులోనూ ఉన్నవి.

నాగదేవకవి (క్రీ.శ. (1150-1195) రుద్రదేవుని సామంతులలో జనగామ తాలూకాలో బెక్కల్లు (ప్రాంతాన్ని) పాలించే రంజనవంశస్థులొకరు. వారిలో గోవర్ధనుడు, మల్లికార్జునుడు, గంగాధరుడు అనే సోదరులు బెక్కల్లు సమీపంలో ఉన్న గుట్టమీద ఒక దేవాలయం నిర్మించి ఒక సంస్కృత శాసనాన్ని (1195) వేయించారు. ఈ శాసనకర్త నాగదేవకవి దామోదరుని కొడుకు. ఈ శాసనం కూడా కవితాత్మకంగా ఉంటుంది

బ్రహ్మశివ కవి 12వ శతాబ్దం : మెదక్ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి సమీపంలోని (ప్రస్తుతం పటాన్ చెరువుగా పిలువబడు 'పొట్లం చెరు' (పొట్లచెరు = పట్టణం, చెరు = చెరువు) గ్రామవాసి ఈ కవి. ఇతడు తెలుగువాడైనా కన్నడంలో రచించాడు. కన్నడ రచనలు మాత్రమే లభిస్తున్నవి. త్రైలోక్య చూడామణి స్తోత్రం, సమయ పరీక్ష అనేవి ఇతని రచనలు. మొదటిదానికి వత్తీస రత్నాలు అని కూడా పేరు. ఇది జినదేవుని, జైనమతాన్ని ప్రస్తుతించిన గ్రంథం.

పాల్కురికి సోమనాథుడు (1160-1240) తొలి స్వతంత్ర రచన చేసినవాడు పాల్కురికి సోమనాథుడు. అందువల్ల తెలంగాణ తొలికవిగా చెప్పవచ్చు. దేశీయమైన భాషను, నుడికారాన్ని, ఛందస్సును తీసికొని దేశీయతకు స్వతంత్ర ప్రతిపత్తి కలిగించాడు.

'ఉరుతర గద్య పద్యోక్తుల కంటె
సరసమై పరగిన జాను తెనుంగు
చర్చింపగా సర్వసామాన్యమగుట
గూర్చెద ద్విపదలు గోర్కి దైవార
- - - - - - - - - - -

తెలుగు మాటలనంగ వలదు - - -
అల్పాక్షరముల ననల్పార్థ రచన – కల్పించుటయె గాదె కవి వివేకంబు
ఆరూఢ గద్యపద్యాది ప్రబంధ
పూరిత సంస్కృత భూయిష్ఠ రచన – మానుగా సర్వసామాన్యంబు గాదు
జాను తెనుగు విశేషము ప్రసన్నతకు - - -
జాతులు రచనా ప్రీతులు - - -

అని పాల్కురికి సంస్కృతానికి కాలత దూరమవుతూ తెలుగు సాహిత్యాలను సొంతగద్దె పై ఉంచాలని ప్రయత్నం చేసాడు.

సోమనాథుడు శైవమత ప్రచారం కోసం సంస్కృత, ఆంధ్ర, కర్ణాటక భాషల్లో అనేక కృతులు రచించాడు.

బసవపురాణం, పండితారాధ్య చరిత్ర, అనుభవసారం, చతుర్వేద సార సూక్తులు, సోమనాథ భాష్యం, రుద్రభాష్యం, బసవరగడ, గంగోత్పత్తి రగడ, శ్రీబసవాఢ్యరగడ, సద్గురు రగడ, చెన్నమల్లు సీసములు, నమస్కార గద్య, వృషాధిప శతకం, అక్షరాంక గద్యపద్యాలు పంచప్రకార గద్య, అష్టకం, పంచకం, బసవోదాహరణం (తెలుగు, సంస్కృతం), మల్లమదేవి పురాణం(అలభ్యం),

మొదలై

సాహిత్యంగా, నేటి వరంగల్, తెల్ల సంస్థానం (?) వెలుగుచూసిన ప్రాచీన రచనలు

ఆనాటి ఆంధ్ర భాషలో కవిత్వం (తెలుగు పదాలు, ఛందస్సు, భావాలు) రావడానికి జైన సిద్ధాంతం (జినవల్లభ) రావడానికి పాల్కురికి లాంటి కవుల ప్రభావమే కారణం.

మల్లిరెడ్డి బెక్కల్లు శాసనం: వరంగల్లు జిల్లా జనగామ తాలూకాలోని బెక్కల్లు ప్రాంతం మల్లిరెడ్డి పాలించేవాడు. ఇతడు జైనధర్మానుయాయి. ఈ శాసనం ఆనాటి కవిత్వానికి ఒక ఉదాహరణగా పండితులు భావిస్తారు. ఇందులో "వెకలంట్ల మైలకమ్మ ఉడియన్" లాంటి మంచి తెలుగు ప్రయోగాలున్నాయి. అక్కడక్కడ అలంకారాలు ఉన్నాయి. ఇందులో పదిహేను పద్యాలు 5 కంద పద్యాలు, రెండు గద్యాలున్నాయి. అన్ని మతాలకు ప్రాధాన్యమివ్వడం, దేవుడొక్కడే అని చెప్పడం ఈ శాసనంలోని విశేషం.

మల్లప్రెగ్గడ (క్రీ.శ. 1181): ఇతడు రచించిన ఉపమాకిరాల శాసనం (క్రీ.శ 1181) లో కవిత్వాంశ ఎక్కువగా లేకపోయినప్పటికీ ఆనాటి వచనం తెలుసుకోడానికి ఉపయోగపడుతుంది. ఈ రచయిత కాకతీయ సామంతుడైన విరియాల రెడ్డి కరణం. ఈ శాసనం ఆనాటి తత్సమ ప్రచుర భాషలో ఉంది. ప్రారంభంగా "స్వస్తి శ్రీ శకవర్షంబులు 1103 ప్లవ సంవత్సర మాఘ శుద్ధ ద్వాదశీ సోమవారము పునర్వసు నక్షత్రము నవగ్రహములు ఏకాదశస్థులై ఉండంగా ... ప్రారంభం.

జాయపసేనాని (క్రీ.శ. 1199-1259): 'నృత్తానికి' సంబంధించిన లక్షణ గ్రంథం రాసిన తెలుగువారిలో వెలుగువాడు ఈ మహాలాక్షణికుడు. విద్యాలో మేటి ... కాకతి గణపతిదేవ చక్రవర్తికి బావమరిది జాయపసేనాని. గజసైన్య సేనాని కూడా. గణపతి దేవుడు ఇతని సోదరిని వివాహమాడి, చిన్నప్పుడే ఇతడిని తమ గుండమాంబ దగ్గర పెంచి, కళాశాస్త్రాలలో శిక్షణ చేయించాడు. 'నృత్తరత్నావళి' గీతరత్నావళి ఇతని రచనలు. రెండో రచన అలభ్యం. 'జాయన రసనాధికారము' గల రచయిత. కవితా సౌందర్యాన్ని నిరూపించిన కవయిత. 'వాద్యరత్నావళి' రచించాడని ప్రతీతి. 'నృత్తరత్నావళి' లోని విషయాలను బట్టి 1253-54 భరతుని నాట్యశాస్త్రం మొదలుకొని తన కాలందాకా వచ్చిన అనేక నాట్య, నృత్త శాస్త్ర గ్రంథాలను కూలంకషంగా పరిశీలించి స్వతంత్ర ప్రతిపత్తిలో రాసిన ప్రామాణిక గ్రంథం ఇది. నాట్య, నృత్తాలు మార్గ, దేశి అని రెండు మార్గాలుగా ఉన్నాయి. భరతుడు చెప్పింది మార్గ. వివిధ ప్రాంతాలలో ప్రచారంలో ఉన్నది దేశి. 'నృత్తరత్నావళి' ప్రధానంగా దేశి నృత్త

మృదల

సంప్రదాయాన్ని వివరించింది. అనంతరము మారుమారిన మేరకు మార్గ సంప్రదాయాన్ని కూడా తెలుపుతుంది.

కవిచక్రవర్తి (క్రీ.శ. 1199–1262): ఇతడు కూడా కొన్ని శాసన రచయితలలో ఒకడు. శాసన కావ్యకవి. గణపతిదేవుని ఆస్థాన కవి. జాయపసేనాని కూడా శాసనాలను రాయడాన్ని బట్టి అతనికి కూడా ఆస్థాన కవి వేసేమో. పాకాల చెరువు శాసనం, గణపేశ్వర శాసనం, కొల్లాపురం వేయుట కలువచెరువు శాసనం మందడం శాసనం, చేబ్రోలు శాసనం ఇతని రచనలు. చివరి రెండు శాసనాలు జాయపసేనాని వేయించినవి.

ఇవే కాక ఈ కాలంలో నామదేవుడు (దుర్గి శాసనం 1251), బాలభారతి (గణపతి సోదరి మైలాంబిక కుందవరం శాసనం -1213), కామదేవుడు (గణపతి మరొక సోదరి మైలాంబిక బయ్యారం శాసనం), విశ్వేశ్వర శివాచార్యుడు, విద్యానాచార్యుడు, గణపతిసేనాని రేచర్ల రుద్రుని పాలంపేట శాసన (1213) రచయిత, మరో సేనానులు మల్యాల చౌండ సేనాని కాటమసేనాని వేయించిన కొండపర్తి శాసనాల (1203, 1241) రచయిత (పేర్లు తెలియవు) మొదలగు గొప్ప కవితాశక్తి గల శాసనకర్తలు ఉండేవారని తెలుస్తుంది.

విశ్వేశ్వర దేశికుడు (శివదేవుడు) క్రీ.శ. 1200–1290: ఇతడు గౌడ దేశంలో పుట్టిన కీర్తిసంపన్నుని శిష్యుడు. తెలంగాణలో అనేక మఠాలు (కాళేశ్వరం, ఏలేశ్వరం), దేవాలయాలు (మంథెన, వెల్లాల, గోళకి) కట్టించి, ఇక్కడే స్థిరపడినాడు. కాకతీయ గణపతి దేవునికి దీక్షా గురువు. గణపతిదేవుని నుండి 'మందరం' అనే గ్రామాన్ని రుద్రమదేవి నుండి వెలగపూడి అనే గ్రామాన్ని పొంది ఈ రెంటిని కలిపి 'గోళకి' అనే అగ్రహారంగా మార్చి, అక్కడ శివాలయం, ప్రసూతి వైద్యశాల నిర్మించినాడు. సత్రం కట్టించి, ఆ సత్రంలో బ్రాహ్మణుల నుండి చండాలుర వరకు అన్ని వర్ణాల వారికి అన్నం పెట్టే ఏర్పాటు చేసాడు. మల్కాపురం శాసనంలో ఇతని చరిత్ర ఉన్నది. ఈ విశ్వేశ్వరుడు శివతత్త్వ రసాయనం అనే గ్రంథాన్ని రచించాడు. అలభ్యం. ఇటీవల శివతత్త్వ రసాయనం దొరికినది. కాకతీయ వంశాన్ని ప్రశంసిస్తూ చాలా శ్లోకాలు రాసాడు.

గోనబుద్ధారెడ్డి: క్రీ.శ. 1210–1240 ప్రాంతం: ఇతడు రంగనాథ రామాయణాన్ని రచించాడు. ఇది తెలుగులో తొలి రామాయణం. వైష్ణవ మతాన్ని జనబాహుళ్యం లోకి తీసుకెళ్ళినది. ప్రసన్నమైన భాష, లోకోక్తులు, జాతీయాలతో కూడుకొని ఉండటం దీని ప్రాచుర్యానికి మరొక కారణం. దీని ప్రతులు భారతదేశమంతటా వ్యాప్తి

వివిధ ప్రాంతాల్లో కొన్ని క్రీడలు (స్త్రీల) లాంటి వినోదాలలో గూడ పాల్గొనడాన్ని బట్టి ఆ గ్రామ ప్రాశస్త్యం ఎలాంటిదో తెలుసుకోవచ్చు. ఇది స్వతంత్ర రచన కాదు గనక, పాల్కురికి వలె స్థానిక పాత్రలు వాస్తవికంగా చిత్రించడం సాధ్యం కాలేదు. కానీ స్థానిక ప్రజల భాషల్ని, ఆచార వ్యవహారాల్ని ప్రవేశపెట్టాడు. ఇంద్రుడు కోడై కూయడం, లక్ష్మణుడు ఏడు గీతలు గీయడం, సులోచన వృత్తాంతం, ఊర్మిళ నిద్ర, లక్ష్మణదేవర నవ్వు లాంటి ఉపాఖ్యానాలు అందుకు నిదర్శనం.

శివదేవయ్య క్రీ.శ. 1220-1320 సాక్షాత్తు ఈశ్వరునిగా ప్రస్తుతింపబడిన మహామంత్రి శివదేవయ్య. గణపతి దేవుడు రుద్రమదేవి, ప్రతాపరుద్రుల మంత్రిగా ఉండి మన్ననలు పొందాడు. సంస్కృతాంధ్ర కవితా పితామహుడు. శివదేవధీమణీ శతకం (అలభ్యం) నుండి మానవల్లి రెండు పద్యాల్ని ఉదాహరించాడు. పురుషార్థసారం (అలభ్యం) నుండి మడికి సింగన సకలనీతి సమ్మతంలో 90 పద్యాలు స్వీకరించాడు.

అభినవ మయూరసూరి క్రీ.శ. 1245 ప్రాంతం: కాకతి గణపతిదేవుడి పాలనా కాలంలో కాకతీయ గణపతి సేనాని మల్యాల గుండనాథుడు నేటి మహబూబ్ నగర్ జిల్లా బిజినేపల్లి మండలంలోని వర్ధమానపురాన్ని ఏలుతుండేవాడు. ఇతని ఆస్థాన కవి సూరి. ఈ శాసనంలో తెలుగు పద్యం కూడా రాశాడు. ఇదంతా తర్వాతి కాలంలో కావ్య శైలిలో ఉంది. ఈ కవి రచించిన మరొక శాసనంలో చిత్రకవిత కనిపిస్తుంది.

కుప్పాంబిక (క్రీ.శ. 1230-1300) గోన వంశం వాళ్ళు, మల్యాల వంశం వాళ్ళు కాకతీయుల సామంతులు. ఈ రెండు వంశాలకు చెందినది కుప్పాంబిక. రంగనాథ రామాయణం రచించిన ప్రసిద్ధకవి గోనబుద్ధారెడ్డి బిడ్డ ఈమె మల్యాల గుండనాథుని భార్య. తన భర్త చనిపోయినప్పుడు క్రీ.శ. 1276లో బూదపూర్ శాసనం వేయించింది. ఈ శాసనాన్ని బట్టి క్రీ.శ. 1230లో జన్మించి ఉండవచ్చని భావించవచ్చు.

వక్రపాటి రంగనాథుడు: 13వ శతాబ్ది ఉత్తరార్థం. వక్రపాటి రంగనాథుడు పాల్కురికి సోమనాథ సమకాలికుడు. మొదట వైష్ణవుడు తర్వాత పాల్కురికి శిష్యుడై పాల్కురికి మార్గాన్ని అనుసరించాడు. శివభక్తి దీపిక, గిరిజానాయక శతకం, చంద్రాభరణ శతకం, శ్రీ.గిరి (నయనగడ) నాథవిక్రమం, వీరభద్ర విజయం, శరభలీల మొ॥వి. ఇతని రచనలు. శివభక్తిదీపిక అనబడే

పద్యాల

నరసింహ శతకం 342 పద్యాల కృతి.

కృష్ణమాచార్యులు: (క్రీ.శ. 1268-1323 సింహగిరి నరహరి! నమో నమో దయానిధీ! అంటూ వచన రూప పదాలతో విన్నపాలు చేసుకున్న పరమ భక్తాగ్రగణ్యుడు కృష్ణమాచార్యులు. ఇప్పటి మహబూబ్ నగర్ జిల్లాలోని సంతవూరు అయినా బాల్యాలు సింహాచలంలోనూ నడుమ కొంత కాలం ఓరుగల్లులోనూ చివరకు శ్రీరంగంలో జీవయాత్ర కొనసాగించాడు. తెలుగులో భక్తి సంప్రదాయ రచనలకు ఆద్యుడని విమర్శకుల అభిప్రాయం. తెలిసినంత వరకు తొలి వైష్ణవకవి. తొలి వచనాల్ని రాసినకవి. 2వ ప్రతాపరుద్రుణ్ణి కలిసినట్లు ఏకామ్రనాథుని 'ప్రతాపరుద్ర చరిత్రము' లో ఉన్నది. ఇతడు 'సింహగిరి వచనాల్ని' విశాఖజిల్లా 'సింహాచలం' లో ఉండి రచించాడు.

క్రాలని రుద్రదేవుడు (రుద్రుడు) (క్రీ.శ. 1300 ప్రాంతం: ఓరుగల్లు నివాసి. క్రీ.శ. 1300 ప్రాంతం వాడు. ఇతని రచన రాజరుద్రీయం. ఇది కాశిక అనే పాణినీయ సూత్రవృత్తికి వ్యాఖ్యానం. ఈ గ్రంథాన్ని రచించింది, ప్రతాపరుద్ర చక్రవర్తి అని కొందరి అభిప్రాయం. ఇతడు ప్రతాపరుద్రుని మంత్రిగా ఉన్నాడు

కపర్ది (క్రీ.శ. 1300 ప్రాంతం: ప్రఖ్యాత వ్యాఖ్యాత మల్లినాథసూరి తండ్రి ఈయన. క్రీ.శ. 1300 ప్రాంతం వాడైన ఇతడు మెదక్ జిల్లా కొలచెలమ (కొల్చారం) నివాసి. ఈయన గొప్ప భాష్యకారుడు. ఆపస్తంబ శ్రౌత సూత్ర భాష్యము 'భారద్వాజ గృహ్యసూత్ర భాష్యము', ఆపస్తంబ గృహ్య పరిశిష్ట భాష్యము, శ్రౌత కల్పవృత్తి, ఆపస్తంబ గృహ్యసూత్ర భాష్యము, దర్శపూర్ణ భాష్యము ఇతని గ్రంథాలు. ఇతని మరొక కుమారుడు ప్రసిద్ధ కవి పెద్దభట్టు.

ప్రతాపరుద్రుడు (2వ) (క్రీ.శ. 1289-1323: కాకతీయులలో గణపతిదేవ రుద్రమదేవిల తర్వాత అంతటి ప్రసిద్ధిగాంచినవాడు ప్రతాపరుద్రుడు. ప్రతాపరుద్రుని కాలంలో భిన్న వాదనలున్నాయి. నల్లగొండ జిల్లా చందుపట్ల గ్రామంలోని పినముత్యాలమ్మ గుడిలో దొరికిన శాసనం ప్రకారం రుద్రమదేవి క్రీ.శ. 1289 (నవంబర్ 25) న చనిపోయినది. కాబట్టి ప్రతాపరుద్రుని పాలనాకాలం 1289 నుంచి మొదలవుతుంది. విద్యానాథుడు, విశ్వనాథుడు, శాకల్యమల్లన, నరసింహుడు, శివదేవయ్య వంటి ఉద్దండ కవిపండితులకు ఆశ్రయదాత. శ్రీహర్షుని ఖండఖండ ఖాద్యానికి వ్యాఖ్య రాసిన గుండయభట్టు

మొదలై

అనే విద్యానాథుడు, సకల శాస్త్రవేత్త వీరభల్లట దేశికుడు, నరసింహుడు, మహాభారతాన్ని నాటకరూపంగా రచించిన గంగాధర కవి, ఇంద్రకల్యాణోదయం రచించిన అప్పయార్యుడు మొ॥ వాళ్ళు కూడ ప్రతాపరుద్రుని ఆస్థానంలోని వారేనని ప్రతీతి. సంస్కృత కర్తలు శాఖలో చాలా గ్రంథాలు రచించిన చక్రవర్తులు, తెలుగు సాహిత్య చరిత్ర రచించిన మంచన కూడా ప్రతాపరుద్రుని ఆస్థాన వాడినట్లు వేదాది రమణకవులు అన్నారు. ఇతడు కవి పండిత పోషకుడే కాక కవి కూడ. సంస్కృతంలో 'యయాతి చరిత్ర', 'ఉషారాగోదయం' అనే నాటకాల్ని రచించాడు.

మారన : 1289 - 1323 - పురాణాన్ని తొలిసారిగా అనువాదం చేసిన మహాకవి మారన. మార్కండేయ పురాణాన్ని అనువదించి ప్రతాపరుద్రుని సేనాని గన్నయ నాయకునికి అంకితమిచ్చాడు. తిక్కనను తన గురువుగా చెప్పుకున్నందు వల్ల ఇతనిది నెల్లూరు ప్రాంతమని కొందరు భావించారు. కాని ఇతని గ్రంథాన్ని అంకితం తీసుకున్న గన్నయ ఓరుగల్లు నగరపాలకుడైనందున, తెలంగాణ వాడని భావించవచ్చు. మార్కండేయ పురాణం స్వతంత్రంగా తెలుగులో విరచింపబడిన మొదటి మహాపురాణం.

విద్యానాథుడు: క్రీ.శ. 1289 - 1323: సంస్కృతంలో అలంకార గ్రంథాలు రచించిన తెలుగువారిలో మొదటివాడు విద్యానాథుడు. ఇతడు ప్రతాపరుద్రుని ఆస్థాన కవి. సుప్రసిద్ధ లాక్షణికుడు. 'ప్రతాపరుద్ర యశోభూషణం' ఇతని లక్షణ గ్రంథం. ఈ గ్రంథంలో ఉదాహరణలన్నింటిలోనూ కాకతీయ ప్రతాపరుద్రుని 'యశోగానం' కన్పిస్తుంది. ఈ గ్రంథం ద్వారాను, ప్రతాపరుద్ర కల్యాణ గ్రంథం ద్వారాను కాకతీయుల పరాక్రమాలు, వారి చరిత్ర తెలుస్తున్నవి. సంస్కృతంలో నాట్యశాస్త్రం, కావ్యాదర్శం, ధ్వన్యాలోకం, అభినవభారతి, కావ్యప్రకాశం వంటి కావ్యశాస్త్ర గ్రంథాల వరుసలో పేర్కొన దగిన కావ్యశాస్త్ర గ్రంథమిది. దీనికి మల్లినాథసూరి కుమారుడు కుమారస్వామి సోమపీథి 'రత్నాపణ' అనే వ్యాఖ్యను, చటుకమర్తి తిరుమలాచార్యులు 'రత్నశాణ' అనే వ్యాఖ్యను రచించారు. భట్టుమూర్తి 'నరసభూపాలీయము' (కావ్యాలంకార సంగ్రహము) దీని అనువాదమే. విద్యానాథుడు ఈ గ్రంథంలో కావ్య, నాటక లక్షణాలను తెలుపడంలో పాటు తాను చెప్పిన లక్షణాలకు లక్ష్యంగా (ఉదాహరణగా) 'ప్రతాపరుద్ర కల్యాణం' అనే నాటకాన్ని రచించాడు.

అగస్త్యుడు (క్రీ.శ. 1289-1323. గంగాదేవి తన సరస్వతి విశ్వనాథుడితో పాటు ఇతడిని స్మరించింది. ఇతను 74 గ్రంథాలు రాసినట్లు గంగాదేవి తెలిపింది. అగస్త్యుడు తన పేరును సార్థకం చేస్తూ విద్య శాస్త్ర, సాహిత్య సముద్రాలను ఆపోశనం పట్టినాడని గ్రంథాలు తెలుపుతున్నాయి. అయితే వీటిలో నాలుగు సంస్కృత గ్రంథాలు మాత్రమే లభిస్తున్నాయి. వీటిలో బాలభారతం, నలకీర్తి కౌముది అనేవి మహాకావ్యాలు. కృష్ణచరిత్ర గద్యకావ్యం. ఇంకొకటి 'అగస్త్య నిఘంటువు'. మణిపరీక్ష, లక్ష్మీస్తోత్రము, లలితాసహస్రనామము, శివసంహిత, శివస్తవము, సకలాధికారము మొ॥ ఇతని గ్రంథాలలోని కొన్ని

శరభాంకుడు: క్రీ.శ. 1289-1323. ఈ కవి కాకతి ప్రతాపరుద్రుని మంత్రి అని తెలుస్తున్నది. ఇతని రచనల్లో 'శరభాంక లింగ శతకం' మాత్రమే దొరుకుతున్నది. ఏకామ్రనాథుని ప్రతాపచరిత్రలో శివదేవయ్యతో పాటు శరభాంకుడిని కూడా పేర్కొన్నారు.

నరసింహుడు: క్రీ.శ. 1289-1323. 2వ ప్రతాపరుద్రుని సమకాలికుడు. వరంగల్లు కోట తోరణ ద్వార శాసనాల్లో లభించిన శ్లోకాల్ని బట్టి, ఇతడు కాకతీయ చరిత్ర 8 సర్గలు 'మలయవతి' అనే గద్యకావ్యం, ఇంకా కొన్ని గ్రంథాలు రచించినట్లు తెలుస్తున్నది. ఇతడు రచించిన 'కాదంబరీ కల్యాణం' అనే నాటకం మాత్రం లభిస్తున్నది. ఇతడు రచించిన 'కాదంబరీ కల్యాణం' అనే నాటకం మాత్రం లభిస్తున్నది. ఇంకా సిద్ధ సంపుటాలు ప్రమదవన సిద్ధాశ్రమం అనే పేరుతో 62 శ్లోకాల్ని శిలాశాసనం మీద లిఖించినాడు. ఇతడు విశ్వేశ్వర శివదేశికుని కుమారుడని ప్రతీతి. ఇది కాకతీయుల యుగంలో వెలువడ్డ స్వతంత్ర కావ్యమని, రచనా వైఖరిలో కాళిదాసు మేఘదూతాన్ని పోలివుంటుందని సుప్రసన్నాచార్యులు అన్నారు.

శాకల్య మల్లన (క్రీ.శ. 1294-1380 మడికంటి సుజాతారెడ్డి, గోపాలరెడ్డి గార్ల సంస్కృత సాహిత్య చరిత్రలో ఇతడు ప్రతాపరుద్రుని కాలం వాడని ఉన్నది. ఆంధ్రదేశంలోని సంస్కృత కవుల్లో ప్రసిద్ధుడు. కాకతీయ, రాచకొండ, విజయనగర రాజ్యాల్లో సత్కరింపబడ్డాడు. ఉదార రాఘవమనే సంస్కృత కావ్యాన్ని రచించాడు. ఇది శాస్త్రకావ్యం. వ్యాకరణ సూత్రాలకు లక్ష్యాలను చూపడానికి ప్రౌఢ ప్రయోగాలు ఇవ్వబడినవి. ఇతడు నిరోష్ఠ్య రామాయణం (సంస్కృతం, అలభ్యం) కూడా రాశాడు. అవధాన విద్యకు ఆరంభకుడితడు. 'అవ్యయ సంగ్రహ నిఘంటువు' అనే మరొక గ్రంథం రచించాడు.

మౌనిక

ఇతడు రాచకొండ ప్రాంతం వాడు. చమత్కారపూరిత కవితా ప్రతిభను కనబరుస్తుంది. అప్పకవీయం, సిద్ధేశ్వర చరిత్రలో ఇతని ప్రస్తావన ఉన్నది.

భాస్కర రామాయణ కర్తలు 14 వ శతాబ్దం. తెలుగులో సంపూర్ణంగా వచ్చిన మొట్టమొదటి రామకథా కావ్యం భాస్కర రామాయణం. చంపూకావ్యాలు, భాగవతాలు వలెనే ఈ మహాకావ్యం కూడా బహుకర్తృకం. ప్రతాపరుద్రుని ఆస్థానంలోని హుళక్కి భాస్కరుడు తన కుమారుడైన మల్లికార్జున భట్టు, శిష్యుడైన రుద్రదేవునితో కలిసి రామాయణ రచనను ప్రారంభించినా గ్రంథం సమాప్తం కాలేదు. తర్వాత అయ్యలార్యుడు యుద్ధకాండ శేషం రాశారు. ప్రబంధ కవులకు మార్గదర్శకమైన రచన ఇది. మల్లికార్జున భట్టు సంస్కృతంలో సర్వతో చంపువు, ఉదార రాఘవం అనే గ్రంథాల్ని రచించిన భట్టు శేషాద్రి రమణ కవులు పేర్కొన్నారు.

విద్యారణ్యస్వామి: క్రీ.శ. 1296 - 1386. విజయనగర మహా సామ్రాజ్య స్థాపనకు ప్రేరకుడు. మహావిద్వాంసుడు, కవి, వ్యాఖ్యాత, మహామంత్రి విద్యారణ్యస్వామి. మాధవాచార్యుడు నామాంతరం. ఈయన ప్రాంతం విషయంలో అభిప్రాయభేదాలున్నాయి. కాని ఏకశిల నుంచి ఓరుగల్లు వాసి అని ధృవీకరించారు. ఈయన విద్యాభ్యాసం కరీంనగర్ జిల్లా ధర్మపురి గ్రామంలో సాగింది. రెండు వ్యాఖ్యానాలు సంగమ వంశస్థులనాడు అభిప్రాయపడ్డారు. క్రీ.శ. 1350 నుండి 1350 వరకు విజయనగర సామ్రాజ్యాన్ని పర్యవేక్షించారు, 1350 నుండి 1377 వరకు బుక్కరాయల మంత్రిగా ఉన్నారు. 1377 లో సన్యాసం తీసుకొని 1380 నుండి 1386 వరకు శృంగేరి పీఠాధిపతిగా ఉన్నారు. (1333 నుండి 1380 వరకు వీరి తమ్ముడు భోగనాథుడు భారతీతీర్థుల పేరుతో శృంగేరి పీఠాధిపతిగా ఉన్నారు.) 1386 లో పరమపదించారు. ఇన్ని పనులు చేస్తూ ఈయన గ్రంథ రచన కూడా చేశారు. జీవన్ముక్తి వివేకం, వేదాంత పంచదశీ వ్యాఖ్య, బృహదారణ్య వార్తిక సారం, ఐతరేయ తైత్తిరీయ ఉపనిషద్దీపిక, అపరోక్షానుభూతి దీపిక, అనుభూతి ప్రకాశిక, పరాశర మాధవీయం (పరాశర స్మృతికి వ్యాఖ్య), శంకర దిగ్విజయం (కావ్యం) జైమినీయ న్యాయమాలా విస్తరమ్, కాలమాధవం???, వివరణ ప్రమేయ సంగ్రహం, సర్వదర్శన సంగ్రహం అనేవి వీరి రచనలు. ఇవన్నీ సంస్కృతంలోవే. సంగీత సారమనే సంగీతశాస్త్ర గ్రంథాన్ని రాసిన దాఖలాలున్నాయి. సంగీతానికి కర్ణాటక సంగీతమనే పేరు రావడానికి ప్రధాన కారకుల్లో ఒకరయ్యారు.

సాయణాచార్యులు: క్రీ.శ. 1300 - 1380 ప్రాంతం. విద్యారణ్యుల తమ్ముడితడు. చతుర్వేదాలకు భాష్యం రచించడంతో పాటు ధాతువృత్తి, పురుషార్థ సుధానిధి, ఆయుర్వేద సుధానిధి, యజ్ఞతంత్ర సుధానిధి, ప్రాయశ్చిత్త సుధానిధి అనే గ్రంథాల్ని కూడా రచించాడు. విద్యారణ్యుల మరొక సోదరుడు భోగనాథుడు కూడా కవే.

అప్పయార్యుడు: క్రీ.శ. 1310. తెలుగు జైనకవి. 1310లో 'జినేంద్ర కల్యాణాభ్యుదయం' అనే సంస్కృత కావ్యాన్ని రచించాడు. పుష్ప సేనాచార్యుని శిష్యుడు. ఇతడు ప్రతాపరుద్రుని కాలంలో ఓరుగంటిలో నివసించడాన్ని బట్టి రెండు విషయాలు తెలుస్తున్నాయి. ఒకటి, కాకతీయులు శైవులైనా పరమతాల్ని సహించారని, రెండు - జైన సాహిత్యం ఇలా ఆదరింపబడుతూ వస్తుందని తెలుస్తుంది.

విశ్వనాథుడు: క్రీ.శ. 1315 ప్రాంతం. కాకతీయ రెండో ప్రతాపరుద్రుని ఆస్థానంలో కవి, గంగాధర కవి కుమారుడు, కాదంబరీకథాసార కర్త నరసింహ కవి అన్న, ప్రసిద్ధ కవయిత్రి గంగాదేవి గురువు, సుప్రసిద్ధ కవి పండితుడు అయిన అగస్త్యుని మేనల్లుడు. విశ్వనాథుని రచనల్లో 'సౌగంధికాపహరణం' అనే సంస్కృత వ్యాయోగం మాత్రమే లభిస్తున్నది. కవి దీనిని ప్రేక్షణకం అన్నాడు. జగత్ప్రసిద్ధ లాక్షణికుడు విశ్వనాథుడు తన సాహిత్య దర్పణంలో రూపకాల్లో ఒకటైన వ్యాయోగానికి ఉదాహరణగా ఈ సౌగంధికాపహరణాన్ని ఉల్లేఖించాడు.

ఉత్తర రామాయణ కవులు, కాచభూపతి, విట్ఠలరాజు (1320-25) రంగనాథ రామాయణ కర్త బుద్ధరాజు కొడుకులైన వీరు రామాయణంలోని ఉత్తర కాండను రచించారు. ఈ బుద్ధరాజు వీరి తండ్రి. ఆదికవి ఉత్తర రామాయణంలో వదిలిపెట్టిన భాగాలను ఇందులో చేర్చి వేశారు. ఆదికవి సంక్షిప్తంగా రాసిన కొన్ని భాగాలను ఈ కవులు విపులంగా వర్ణించారు.

తొలి తెలుగు స్వర యోగి గణపనారాధ్యుడు క్రీ.శ. 1323-45. ఇతడు ఓరుగల్లు ప్రాంత నివాసి. తొలి తెలుగు స్వర యోగి. ఈ కవి యోగ శాస్త్రవేత్త అయినందున యోగశాస్త్రాల్ని బట్టి పరిశోధించి 'స్వరశాస్త్ర మంజరి'గా ద్విపదలో రచించాడు. 'మనోబోధ' రాసిన గణపనారాధ్యుడు ఒకరున్నారు. ఒకే పేరుతో ఇద్దరు గ్రంథకర్తలు కనిపిస్తున్నారు.

కొందరు మొగంటి శాస్త్రకవులు : ఆయా సందర్భాలలో ఓరుగల్లులో ఉన్న శాస్త్రవేత్తలు తెలిపారు.

* రుద్రదేవుని కాలంలో వరంగల్‌లో పాలకుర్తి సోమన్న ఒక గొప్ప వైద్య శాస్త్రవేత్త ఉండేవాడు. ఇతడు మహాకావ్యాలు రచించాడు. అను శస్త్రచికిత్సలు చూపించాడట.

* పాలకుర్తివారి కాలాన సోమనాథుడు ఆయుర్వేదం సంగీతం రసవాదం వంటి శాస్త్రాలలో దిట్ట.

* ప్రతాపరుద్రుని కాలపు శ్రీకరపండితుడు, ఓరుగల్లు కాలపు చిక్కయ్యశెట్టి గొప్ప శాస్త్రజ్ఞుడు. చిక్కయ్యశెట్టి 'రసరత్నలక్ష్మి' ని రచించాడు.

* లక్ష్మణ పండితుడు వైద్యరాజవల్లభం రచించాడు. చిక్కయ్యశెట్టి కుమారుడు దామోదరశెట్టి 'బాలచింతామణి' రచించాడు.

* దామోదరశెట్టి కుమారుడు సారంగధరుడు తన సారంగధర సంహితలో శాస్త్ర దేశీయ మూలాలను వర్ణించాడు. నాడి క్రమం వల్ల కలిగే ఇతర రోగాలను ఇతను సూచించాడు. నాడి పరీక్షించి రోగనిర్ధారణ చేయడం - శాస్త్రంలో ఈయన చేసిన చొప్పు.

* లోలింబరాజు వైద్య జీవన వైద్యావతంసలతో పాటు సుందర దామోదరం, చమత్కార చింతామణి వంటి కావ్యాలను కూడా రాశాడు.

* బసవరాజు బసవరాజీయమనే వైద్యగ్రంథాన్ని రచించాడు.
* నారయ పశువైద్యనిపుణుడు.
* శ్రీపతిపండితుడు అనేక వైద్యగ్రంథాల్ని రచించాడు.
* ప్రసన్నలరాయుడు నేత్రవైద్య నిపుణుడు.
* ఆత్రేయుడు భౌతిక వైద్యుడు.
* ధన్వంతరి శస్త్ర వైద్యుడు.
* రాజయ్య 'సస్యానందం'
* మనుమంచిభట్టు హయలక్షణ విలాసం
* 14వ శతాబ్దపు మాధవాచార్య సోదరుడు సాయణుడు అన్నవైద్య, ఆయుర్వేదాలలో నిపుణుడు.

కొమరి పాటల్లి కృష్ణారెడ్డి : 14వ శతాబ్దపు పూర్వార్థం. శ్రీనాథుడంతటి వాడు మెచ్చిన మహాకవి ఇతడు. ఈయన సంస్కృతంలో రాసిన వృత్తి

ప్రతాపరుద్రుని కాకతీయ సామ్రాజ్య వైభవాన్ని, ఓరుగల్లు నగరాన్ని వర్ణించిన రచన ఇది. రూపక భేదాల్లో ఒకటైన 'వీథి' ప్రక్రియ ఇది. పాల్కురికి రచనల తర్వాత తెలంగాణ (ఓరుగల్లు పట్టణం) జీవితాన్ని విస్తృతంగా వర్ణించిన గ్రంథమిదే. అనుసరించే వినుకొండ వల్లభరాయల క్రీడాభిరామం వస్తుంది. ఈయన రాసిన త్రిపురాంతకోదాహరణం అద్వితీయరచన. ఇవి కాక మదన విలాసం (అముద్రితం) చంద్రతారావళి, అంబికా శతకం (అముద్రితం) అనే గ్రంథాలు రాశాడు.

నిడుదవోలు వెంకటరావు, చాగంటి శేషయ్య, ఈటుకూరు వెంకటనరసయ్య, ఖండవల్లి లక్ష్మీరంజనం, మల్లంపల్లి సోమశేఖరశర్మ ఆదిగాగల ప్రముఖుల పరిశోధనల ఫలితంగా మనకు తెలుస్తున్న కాకతీయ సాహిత్య వైభవమిది. చరిత్రకన్నా అందని సాహిత్యం ఎంత దాగి ఉన్నదో తెలుసుకోవాల్సిన బాధ్యత మనందరిది.

---

## పద్మనాయక యుగం (1325-1482)

కాకతీయుల అనంతరం మధుర, తెలంగాణాలు ఢిల్లీ సామ్రాజ్యంలో రెండు రాష్ట్రాలయ్యాయి. ఆంధ్రనగరిగా పిలువబడే ఓరుగల్లు సుల్తాన్‌పూర్ అయింది. జలాలుద్దీన్ అహసన్ షా మధుర రాజుగా, తెలంగాణా దేవగిరి వజీరయిన మాలిక్ బుర్హానుద్దీన్ పాలనలోకి వచ్చింది. మహ్మద్ బిన్ తుగ్లక్‌కు వ్యతిరేకంగా జరిగిన దేశవ్యాప్త ఆందోళనల్లో భాగంగా ఆంధ్రదేశంలో స్వాతంత్ర్య రాజ్యస్థాపన కోసం తిరుగుబాట్లు జరిగాయి.

ప్రతాపరుద్రుని కాలంలో సేనాని అయిన రేచర్ల సింగమనాయకుడు దక్షిణ తెలంగాణాలో స్వతంత్రంగా పద్మనాయక రాజ్యాన్ని స్థాపించాడు. కాకతీయ సామ్రాజ్య శిథిలాల నుండి కంపిలి (విజయనగర) రెడ్డి, వెలమ, నాయక అనే నాలుగు స్వతంత్ర రాజ్యాలు ఆవిర్భవించినవి. యావదాంధ్ర దేశంలో ముస్లింల అధికారం అంతమయ్యింది.

వీటిలో తెలంగాణాతో సంబంధమున్న పద్మనాయక వంశానికి మూలం కాకతీయుల సామంతుల్లో ఒకరైన రేచర్ల రెడ్లు. రేచర్ల నామిరెడ్డి మేనల్లుడు చెవిరెడ్డి పద్మనాయక వంశానికి మూలపురుషుడు. ఈ చెవ్విరెడ్డి వంశస్థులే వైష్ణవమతాన్ని స్వీకరించి, సంస్కరణ మార్గంలో పయనించి వెలమలై రేచర్ల పద్మనాయకులయ్యారు.

వివిధ భాషల సమ్మేళనంతో రూపొందిన ఉర్దూభాష మహ్మద్

ప్రవక్త

ఇప్పటి వెంట దేవరకొండ ఆంధ్రలో భాగంగా తెలంగాణకు వచ్చింది. ఈ కాలంలో దక్షిణ వైపున దక్షిణగా పరిపాలించారు తెలంగాణ భాషా సాహిత్యాల మీద గాఢమైన ముద్ర వేసింది. పద్మనాయక రాజులు స్వయంగా కవి పండితులు కావడంవల్ల ఈ కాలంలో సంస్కృతంతో పాటు తెలుగు భాషా సాహిత్యాలకు మంచి ఆదరణ లభించింది. ఈ యుగంలోని కొంతమంది కవులను పరిశీలిద్దాం.

సర్వజ్ఞ పద్మనాయక భూపాలుడు: (క్రీ.శ. 1310 - 1360. సర్వజ్ఞ బిరుదు గల ఇక పద్మనాయక భూపాలుని రచన సారంగధర చరిత్ర. అత్తాను రామానుజాచార్యుల (శ్రీ కృష్ణ కురవంజి ఉన్న) ప్రాచీనమైన తాళపత్ర సంపుటంలోనే ఈ యక్షగానం ఉంది.

తెలుగులో ఇప్పటివరకు ప్రోలుగంటి చెన్నశౌరి రచించిన సౌభరి చరిత్రం మొదటి యక్షగానంగా, రుద్రకవి సుగ్రీవ విజయం ప్రాచీన తొలి యక్షగానంగా భావించబడుతుంది. కాని ఈ సారంగధర చరిత్ర తొలి యక్షగానం అయ్యే అవకాశముంది. రాచకొండ సింగభూపాలుని కొలువులోని అనపోతా నాయకుడు కవి పండిత పోషకుడై 'అభిరామ రాఘవము' నే నాటకాన్ని రాశాడు. ఇది అలభ్యం. కాని ధ్వన్య సుధాకరంలో పేర్కొనడం జరిగింది.

విశ్వేశ్వరుడు (క్రీ.శ. 1320 - 1400 చమత్కార చంద్రిక, వీరభద్ర విజృంభణం, కరుణా కందళం ఇతని రచనలు.
కొరవి - సత్యనారాయణ (క్రీ.శ. 1335 - 1370 - ఇంద్రకవి పితామహుడిగా పేర్కొనబడ్డ కొరవి సత్యనారాయణ రాచకొండ నివాసి.

కందనామాత్యుడు (క్రీ.శ. 1350 ప్రాంతం: ఈ కందనామాత్యుడే మడికి సింగనకు స్నేహ బాంధవ్యుడు. అందుకే మడికి సింగన తాను రాసిన పద్మపురాణం, భాగవత దశమ స్కంధం కందనామాత్యునికి అంకితమిచ్చాడు. కందనామాత్యుడు నీతి తారావళి అనే కృతి సంకలనం రచించాడు.

కవిమల్లుడు: (క్రీ.శ. 1360 - ఇ- ఇతడు గణమంజరి, పదమంజరి అనే సంస్కృత కావ్యాలు రచించాడు. సౌప్తిక రాజమంత్రము, భేతాళ పంచవింశతి, విక్రమార్క చరిత్ర అనే మూడు తెలుగు కావ్యాల్ని రచించాడు. 'కవిమల్లుని ఘటిక' అనే వ్యాకరణ గ్రంథం కూడా రచించాడు. శ్రీనాథునంతటి ప్రౌఢుల ఇతని రచనలో ఉంది. ఇతడు నిఘంటువు కూడా రచించినట్లు కొంతమంది విమర్శకులు తెలిపారు.

మృదుల

పశుపతి నాగనాథ కవి: అనవోతానాయుని మరొక ఆస్థానకవి పశుపతి నాగనాథ కవి (క్రీ.శ.1369 ప్రాంతం) మదన విలాసం, విష్ణుపురాణం రచించాడు. మదన విలాసంలో పద్మనాయకుల చరిత్ర కనిపిస్తున్నది.

మాయిభట్ట భాస్కరాయుడు: ఇతడు పదవాక్య ప్రమాణ విజ్ఞుడు. ఇతడు శాసన కవి

నాదెంద్ర కవి: నల్లగొండ జిల్లా భువనగిరి ప్రాంతం వాడు. క్రీ.శ.1400 ప్రాంతం వాడు. వైష్ణవుడు 'రమాధీశ్వర శతకం' ఇతని రచన

నరసింహ సూరి: కరీంనగర్ జిల్లా ధర్మపురికి చెందినవాడు. విద్యారణ్యస్వామికి సమకాలికుడు. 'ప్రయోగపారిజాతం' ఇది స్మృతి గ్రంథం. భారతదేశమంతటా ప్రసిద్ధం. షోడశ సంస్కారాలు. పాకయజ్ఞ కాండ ఆచారాలు ఇందులో భాగాలు

మడికి సింగన: కాలగర్భంలో కలిసిన ఎందరో కవుల గురించి 'సకల నీతి సమ్మతం'తో రచించాడు. పద్మపురాణోత్తర ఖండం, భాగవత దశమ స్కంధం (ద్విపద) - వెలుగు కందనామాత్యునికి అంకితం ఇచ్చాడు. జ్ఞాన వాసిష్ఠం రచించాడు. 'సకల నీతి సమ్మతం' తెలుగు సాహిత్యంలో మొదటి సంకలన గ్రంథం. తనకు ముందున్న పంచతంత్రం, కామందకం, నీతిసారం, నీతితారావళి, నీతిభూషణం, నీతి భూషణం, పురుషార్థసారం, మహాభారతం వంటి 21 గ్రంథాల నుండి వివిధ సందర్భాల్లో పలు రాజ్యాలలోని రాజనీతులను ఏరి సంగ్రహించిన సంకలన ప్రబంధం. ఇందులో 'మదీయం' అని పేర్కొన్న పద్యాలు సింగనవి. ఈ గ్రంథాలలో కొన్ని మాత్రమే దొరుకుతున్నాయి.

గంగాదేవి: క్రీ.శ. 1370 ప్రాంతం: ఈమె కాకతీయుల ఆడబిడ్డ. విజయనగర రాజైన బుక్కరాయల కోడలు, కుమార కంపరాయలు భార్య. సౌగంధికాపహరణ కావ్యకర్త విశ్వనాథ కవి శిష్యురాలు. దొరుకుతున్న సమాచారం మేరకు ఈమె తెలుగుజాతి మొదటి సంస్కృత కవయిత్రి. ఈమె తెలుగులో ఏమైనా రాసినట్లు ఆధారాలు లభించడం లేదు. సంస్కృతంలో 'మధురా విజయం' అనే కావ్యం రాసింది. ఇది 9 సర్గల చారిత్రక కావ్యం. 14వ శ.లో యవనుల దురాక్రమణలతో దక్షిణ భారతం పరాయి పాలౌతున్నప్పుడు అడ్డుకట్టవేసిన కంపరాయల విజయాలే ఇందులోని ఇతివృత్తం. సర్గకొక ఛందం వాడి ఛందోవైవిధ్యం ప్రదర్శించింది. ఉపమ ఉత్ప్రేక్షలాంటి అనేక అలంకారాలతో నిండిన రసవత్తరమైనది. ఉపమలో కాళిదాసును తలపింపచేస్తుంది.

సర్వజ్ఞ సింగమ భూపాలుడు (2వ) క్రీ.శ. 1384-1399. 1వ అనపోత నాయకుని కొడుకు ఇతడు. కృష్ణదేవరాయలు వలె మహా ప్రజ్ఞాశాలి. సంగీత నాట్య విద్వాంసుడు. కవి నాయకుడాయన. అనేక మంది కవి పండితులను పోషించిన వాడు. ఒకవైపు రాచకొండ పరిపాలన మరోవైపు సాహిత్య పోషణ గావించాడు. ప్రముఖ లాక్షణికుడు విశ్వేశ్వరుడు, బొమ్మకంటి అప్పయాచార్య, నాగనాథుడు, శాకల్య మల్లన భట్టు, శాకల్య అయ్యలార్యుడు. ఇతని ఆస్థానములోని వారే. సంస్కృతంలో రసార్ణవ సుధాకరం అనే అలంకార శాస్త్రం, సంగీత సుధాకరం అనే నాట్య గ్రంథం, కందర్ప సంభవం అనే కావ్యం, కువలయావళి (రత్న పాంచాలిక) అనే నాటక రాసాడు. ఇతని గురించి అనేక చాటు పద్యాలు ప్రస్తుతం చెలుతున్నాయి.

బొమ్మకంటి అప్పయాచార్యులు క్రీ.శ. 1380-1412. సర్వజ్ఞ సింగభూపాలుని ఆస్థాన పండితుడు. అమరకోశానికి వ్యాఖ్య రాసాడు. ఇది 'అమరపద పారిజాతము'. దీని వల్ల సంస్కృత సాహిత్య అధ్యయనం ఈ కాలంలో ప్రముఖంగా ఉందనే విషయం తెలుస్తుంది. లక్ష్య లక్షణ వేది యైన సింగభూపాలుని చే సూచిత గ్రంథం ఇది. శిష్యహితార్థం ఈ వ్యాఖ్యను రాసాడని ప్రతీతి.

సర్వజ్ఞ సింగమ భూపాలుడు (3వ) క్రీ.శ. 1425-1475. శ్రీమన్ సర్వజ్ఞరాయడు రాజుల్లో ఇతడు కూడా ప్రసిద్ధుడు. స్వయంగా కవి కాకపోయినా గొప్ప పండితుడని వెలుగోటి వంశావళిలో పేర్కొన్న శ్రీనాథుని పద్యం వల్ల తెలుస్తుంది. 'దీనారటంకాల తీర్థమాడించితి - - - రావు సింగావ భూపాలు భవనాలు' సకల సద్గుణ నికురంబ శారదాంబ పాలిన కాంతి కాలం. ఇతని ఆస్థాన కవి. శ్రీనాథుడు, మల్లినాథసూరి మొదలగు ఎంతోమంది కవి పండితులను ఆదరించాడు.

గౌరన క్రీ.శ. 1380-1450. గౌరన రాచకొండ వాసి. గౌరన తండ్రి అయ్యలామాత్యుడు. గౌరన సంస్కృతంలో లక్షణదీపిక అనే ఛందో గ్రంథాన్ని, తెలుగులో నవనాథ చరిత్ర, హరిశ్చంద్రోపాఖ్యానం అనే కావ్యాలను రచించాడు. ఈ రెండు కావ్యాలను రాజులకు కాకుండా తన ఇష్టదైవం శ్రీశైల మల్లికార్జునునకు అంకితం చేసాడు.

తెలంగాణ, రాయలసీమల్లో విశేషంగా వ్యాపించిన నాథ సంప్రదాయాన్ని తెలుగు సాహిత్యంలో మొదటిసారిగా ప్రవేశపెట్టింది గౌరన. సాహిత్యంలో గమనించవచ్చు. విగతప్రాప్తను కులతత్వాన్ని నిరసించిన నాథ సంప్రదాయాన్ని స్వీకరించడం ద్వారా, రాజులను, దేవుళ్లను నాయకులుగా కాక సిద్ధులను నాయకులుగా మలిచి